# కరీంనగర్ సూర్య

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 06 ఫిబ్రవరి 2024 | 12పేజీలు


## పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

సూర్య కరీంనగర్ ప్రతినిధి



(వివరాలు 2లో)

## ఓటమి భయంతోనే బండి సంజయ్
# లోకల్..నాన్‌లోకల్ ఫీలింగ్ తెస్తున్నాడు

**కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్**



- అధికారంలో లేకున్నా ప్రజాక్షేత్రంలోనే ఉంటాం
- ప్రజల సమస్యలు తెలుసుకుని ప్రజల పక్షాన పోరాటం చేస్తాం

సూర్య కరీంనగర్ ప్రతినిధి

ఓటమి భయంతోనే బండి సంజయ్ లోకల్..నాన్ లోకల్ ఫీలింగ్ తెస్తున్నాడని... నేను కూడా కరీంనగర్ గడ్డపైనే పుట్టినవాడనని... రాజకీయాల్లో గెలుపోటములు సహజమని ప్రజాస్వామ్యంలో ప్రతి పక్ష హోదా వరమని... ప్రతిపక్షంలో ఉంటే ప్రతి ఒక్కరి సమస్య తెలుసుకుని ప్రభుత్వాన్ని నిలదీసి ప్రజా సమస్యలపై గళమెత్తే (మిగతా 2లో)



## మాదకద్రవ్యాల నియంత్రణలో
# ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



- సత్ప్రవర్తన కలిగిన పౌరులతో కూడిన సమాజం సత్వర ప్రగతికి మూలం
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ల "డి- ఆడిక్షన్" ఏర్పాటు

సూర్య రాజన్న సిరిసిల్ల.

మాదకద్రవ్యాలను నియంత్రించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ లోని బస్తి దవాఖానలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "డి-ఆడిక్షన్" సెంటర్ ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలసి ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ప్రారంభించారు. మాధకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకుం టున్న వారిని సన్మార్గంలో నడిపించేందుకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేక చొరవతో జిల్లా కేంద్రంలోని (మిగతా 2లో)

## దివి కేగసిన
# మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు

- బీసీ ముద్దుబిడ్డగా ఉమ్మడి జిల్లాలో గుర్తింపు
- ప్రజల మనిషి బిరుదు ఇక లేరు
- శోకసంద్రంలో పెద్దపెల్లి నియోజకవర్గ ప్రజలు

సూర్య - సుల్తానాబాద్

మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు వీరాభిమాని, పెద్దపెల్లి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బిరుదు రాజమల్లు సోమవారం ఉదయం హైదరాబాదులోని తన నివాసంలో ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందారు, గత 15 రోజుల క్రితం అనారోగ్యంతో హైదరాబాద్ ఆసుపత్రిలో చేరి చికిత్స పొంది తన స్వగృహంలో బిరుదు రాజమల్లు స్వర్గస్తులైనారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బీసీ ముద్దుబిడ్డ బిరుదు ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ నేనున్నా తమ్మి అంటూ భరోసా ఇస్తూ ప్రజల మనిషిగా గుర్తింపు (మిగతా 2లో)





## మెరుగైన వైద్యంకోసం వందపడకల ఆసుపత్రి

**- చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం**

**- 100 పడకల ఆసుపత్రికి భూమి పూజ**



సూర్య, చొప్పదండి

చొప్పదండి నియోజకవర్గ కేంద్రంమైన చొప్పదండి పట్టణం లో నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా 37.50 లక్షలతో చేపట్టిన 100 పడకల ఆసుపత్రి భవనాల నిర్మాణానికి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం (మిగతా 2లో)

# దళిత బంధు అమలులో జాప్యం చేస్తే ఆందోళనలు

## - హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**సూర్య, హుజురాబాద్**

దళితుల అభ్యున్నతి కోసం దళిత బంధు పథకం గత ప్రభుత్వం ఏర్పాటు చేయగా చాలామందికి దళిత బంధు రెండో విడత నిధులు ఇవ్వడం లేదని నిధుల విడుదలలో జాప్యం చేస్తే ఆందోళన తప్పదని హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల అభ్యున్నతి కోసం దళిత బంధు పథకాన్ని పైలెట్ ప్రాజెక్టుగా హుజురాబాద్ ని ఎన్నుకొని హుజురాబాద్ లోని దళిత కుటుంబాల అందరికి దళిత బంధు అమలు చేశారని అన్నారు. అందులో భాగంగా కొంతమందికి రెండో విడత రావాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం మారడంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దళిత బంధు అకౌంట్లను ఫ్రీజ్ చేయించి వారి జీవితాలను ఆగం చేసిందని ఆయన అన్నారు. సోమవారం హైదరాబాద్ లోని తన నివాసంలో ఆయన నియోజకవర్గ దళిత బంధు తో ఆత్మహత్యయత్నానికి పాల్పడిన బాధితులకు సానుభూతి తెలిపారు. ఇదే క్రమంలో రెండో విడత దళిత బంధు రాకపోవడంతో హుజురాబాద్ నియోజకవర్గంలోని వీణవంక, జమ్మికుంటకు చెందిన దళిత సోదరుడు, సోదరీమణి గాజుల అమల, శ్రీనివాస్ లు మనస్థాపంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారని అన్నారు. బ్యాంకులు ఫ్రీజ్ చేసిన దళిత బంధు అకౌంట్ లను ఫ్రీజ్ ఎత్తివేసి హుజురాబాద్ నియోజకవర్గంలోని దళితులందరికీ వెంటనే రెండో విడత విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళిత బంధు అమలులో జాప్యం చేస్తే హుజురాబాద్ లోని దళితులందరితో పాటు రాష్ట్రంలోని దళిత కుటుంబాలతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

# గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు టిఎస్ యుటిఎఫ్ తోనే సాధ్యం

## - యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో తెలంగాణ మైనారిటీ గురుకుల ఉపాధ్యాయుల సమస్యలపై విస్తృతస్థాయి సమా వేశం యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్ ఆధ్వర్యంలో స్థానిక టీఎన్జీవో భవన్లో నిర్వహించారు. యుటిఎఫ్ మైనారిటీ విభాగం రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మైనారిటీ గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కార సాధనలో టీఎస్ యుటిఎఫ్ రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ముఖ్యంగా గత ప్రభుత్వ హయాంలో అపరిష్కృతంగా మిగిలిపోయిన, అశాస్త్రీయంగా అమలు చేసిన 317 జీవోను రద్దుచేసి ట్రాన్ఫర్స్ ప్రమోషన్స్ వెంటనే నిర్వహించాలని, కేర్ టేకర్లను నియమించి ఉపాధ్యాయులపై ఒత్తిడి తగ్గించాలని, ప్రిన్సిపల్స్ హౌస్ మాస్టర్స్ అలవెన్స్ ని జారీ చేయాలని, సెలవు రోజులలో పనిచేసిన కాలానికి సిసిఎల్స్ మంజూరు చేయాలని, ప్రిన్సిపల్స్ కు డిడిఓ పవర్స్ కల్పించాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని నూతన ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గోల్కొండ శ్రీధర్,కే ఎఫ్ జావేద్, రాజమౌళి, జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్యాంసుందర్, భూమేశ్వర్, మైనారిటీ గురుకుల రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాంబాబు,మహేష్, రాష్ట్ర కార్యదర్శి భూపేందర్ కౌర్, భారత్, ఎంఎస్టిఎఫ్ సెక్రెటరీ సురేష్, సీనియర్ నాయకులు గడ్డం అశోక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కరాటే పోటీల్లో ఆల్ఫోర్స్ విద్యార్థులకు బంగారు పతకాలు

**సూర్య,కరీంనగర్ రూరల్**



స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు ఇండో నేపాల్ కరాటే చాంపియన్షిప్లో బంగారు పతకాలు సాధించారు ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను చైర్మన్ వి.నరేందర్ రెడ్డి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలలో కరాటేకు ప్రత్యేకత ఉన్నదని అన్నారు,కరాటే అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహింపబడినటువంటి ఇండో నేపాల్ కరాటే చాంపియన్షిప్లో పాఠశాలకు చెందినటువంటి ఓ. వంశవర్ధన్, 8వ తరగతి అండర్ 12 బాలుర విభాగంలో వెపన్లో బంగారు పతకం, కటాలో కాంస పతకం, ప్రణవి గౌతమ్, 3వ తరగతి అండర్ 12 బాలికల విభాగంలో వెపన్లో రజతం మరియు కటాలో కాంస్యం, సుధీక్ష్య, 7వ తరగతి అండర్ 12 బాలికల విభాగంలో కటాలో రజతం కుమిటేలో రజత పతకాలు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయబృందం విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజావాణి కార్యక్రమానికి 256 ఆర్జీలు

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రజావాణి కార్యక్రమంతో ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కారం చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 256 మంది నుండి అర్జీలను స్వీకరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో 256 ఫిర్యాదులను స్వీకరించగా అందులో కరీంనగర్ మున్సిపల్ కార్యాలయానికి 28, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కు 5, పోలీస్ కమిషనర్ కార్యాలయానికి 11, జిల్లా పంచాయితి కార్యాలయానికి 21, కరీంనగర్ ఆర్డీవో 7, కరీంనగర్ రూరల్ తహసీల్దార్ కార్యాలయానికి 16 ఫిర్యాదులు రాగా మిగిలిన శాఖలన్నింటికి కలిసి 189 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ పవన్ కుమార్,మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, ఆర్ డి ఓ మహేశ్వర్,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణ ఉద్యమ నేత ,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నీ సీఎం రేవంత్ రెడ్డి రండ అని మాట్లాడటాన్ని నిరసిస్తూ కరీంనగర్ లో బీఆర్ఎస్వీ నాయకులు సోమవారం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ పై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, బేషరతుగా సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాదనుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకువచ్చిన మహాత్ముడిని పట్టుకుని రండ అని మాట్లాడటం సీఎం రేవంత్ రెడ్డి అహంకారానికి నిదర్శనమని అన్నారు. ఓటుకు నోటు కేసులో దొరికిన సీఎం రేవంత్ రెడ్డి రండ అని, వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ప్రజాలను తప్పుదోవ పట్టించి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి రండ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు ఏనుగు రవిందర్ రెడ్డి, బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు న్ జక్కుల నాగరాజు యాదవ్, భూక్య తిరుపతి నాయక్, కేంసారం తిరుపతి, ద్యావ మధుసూదన్ రెడ్డి, వేణుయాదవ్, ప్రదీప్, రాజునాయక్, రమేష్, విజేందర్, అనీల్, స్వామి, ప్రశాంత్, సాయికృష్ణ, మహేష్, మల్లికార్జున్, విప్లవ్, సుదర్శన్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

# ఇండో- నేపాల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ లో సెయింట్ జార్జ్ విద్యార్థుల ప్రతిభ.

**సూర్య,కరీంనగర్ రూరల్**

కరీంనగర్లోని అంబేడ్కర్ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన ఇండో-నేపాల్ ఓపెన్ కరాటే చాంపియన్షిప్ లో సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల సీబీఎస్ఈ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించినట్లు చైర్మన్ ఫాతిమారెడ్డి తెలిపారు,ఈ సందర్భంగా సోమవారం విద్యార్థులను పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో చైర్మన్ అభినందించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్.సుహాస్(8వ తరగతి),వి. అఖిరానందన్ (7వ తరగతి), ఎం.సాయిచరన్ (7వ తరగతి) %ఁ% నటరాజ్ (7వ తరగతి) బంగారు పతకాలు, ఈ. వర్షిత్(8వ తరగతి),ఎస్. అద్వైత్ (6వ తరగతి), హృషికేశ్ (5వ తరగతి) %ఁ% విశాల్ (4వ తరగతి) రజత పతకాలు మరియు అతిరద్ (6వ తరగతి), ప్రణీత్ (4వ తరగతి), అనన్య (4వ తరగతి), జయ్ దిత్య (3వ తరగతి),సిహెచ్. రిత్విక్(3వ తరగతి), శ్రితన్ (3వ తరగతి) %ఁ% అభిరణందన్(1వ తరగతి) కాంస్య పతకాలు సాధించారన్నారు,ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ భార్గవ్ గారు,నిరంజన్ , తల్లి దండ్రులు అధ్యాపక బృందం పాల్గొన్నారు

# నేడు రంగాపూర్ కు ఎంపీ బండి సంజయ్ రాక

**సూర్య, హుజురాబాద్ రూరల్**

ఈనెల 6వ తేదీ మంగళవారం కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ హుజురాబాద్ మండలం రంగాపూర్ గ్రామానికి రానున్నారని బిజెపి జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్ తెలిపారు. పల్లె నిద్రలో భాగంగా ఎంపీ బండి సంజయ్ గ్రామానికి రానున్నారని, బూత్ స్థాయి కార్యకర్తలతో సమావేశం నిర్వహించి దళిత కాలని నీ సందర్శించి గ్రామపంచాయతీ వివరాలను కనుక్కుంటారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అనేక పథకాలపై ప్రజలకు వివరిస్తారని ఆయన తెలిపారు.

# గ్రామాల్లో అభివృద్ధి బాధ్యత ప్రత్యేక అధికారులదే

## - ఎంపీపీ సరిగొమ్ముల పావని వెంకటేష్

**సూర్య, ఇల్లందకుంట**

గ్రామాలలో సర్పంచుల పదవీకాలం పూర్తయి వారి స్థానంలో ప్రత్యేక అధికారులు బాధ్యతలను చేపట్టిన నేపథ్యంలో అభివృద్ధి కుంటు పడకుండా చూడవలసిన బాధ్యత వీరిదేనని ఎంపీపీ సరిగొమ్ముల పావని వెంకటేష్ అన్నారు. సోమవారం మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ సరిగొమ్ముల పావని వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఫిబ్రవరి 1తో గ్రామ పంచాయతీల పాలకవర్గం పదవీకాలం ముగియడంతో సర్పంచులు లేని సర్వ సభ్య సమావేశం నిర్వహించుకోవడం ఈ ఐదు ఏళ్లలో మొదటి సారి అని, మండల స్థాయి లోని గెజిటెడ్ అధికారులనే గ్రామాలకు ప్రత్యేక అధికారులుగా ప్రభుత్వం నియమించిందని, మళ్లీ సర్పంచుల ఎన్నికలు వచ్చే వరకు అన్ని గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుందని, వారు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా గ్రామాలను అభివృద్ధి పథం వైపు తీసుకెళ్లాలని సూచించారు. వచ్చే మార్చి నుండి పదవ తరగతి పరీక్షలు జరగనుండగా ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత పొందే విధంగా మంచి జిపిఎ సాధించే దిశగా చర్యలు



తీసుకోవాలని మండల విద్యాధికారికి సూచించారు. త్వరలో వేసవికాలం రాబోతున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు మిషన్ భగీరథ నీటిని అందించాలని అన్నారు. అనంతరం మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో ఉన్న 16 ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మొదటి విడతలో సీఎం బ్రేక్ ఫాస్ట్ అల్పాహారం అందిస్తున్నామని, పదవ తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకొని ఉదయము సాయంత్రము ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు దీటుగా ఉత్తీర్ణత సాధించే దిశగా అడుగులు వేస్తున్నామని అన్నారు. వైద్య అధికారి తులసిదాస్ మాట్లాడుతూ గ్రామాలలో ఒకరోజు డ్రైడే ను ప్రజలందరు తప్పనిసరిగా పాటించాలని తద్వారా నీటి నిల్వలు లేకుండా చేసి దోమల వ్యాప్తిని అరికట్టవచ్చునని అన్నారు. ఇల్లందకుంట మండలంలో ఫిబ్రవరి 12,19వ తేదీలలో 1 -19 సంవత్సరాల పిల్లలకు పాఠశాలలలో, అంగన్వాడి కేంద్రాలలో అల్బెండజోల్ మాత్రలు వేయడం జరుగు తుందని తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి రజిత మాట్లాడుతూ రైతులకు రైతుబంధు, రైతు బీమా,పిఎం కిసాన్ వంటి పథకాల అమలులో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎప్పటికప్పుడు వారికి ఈకేవైసీ పూర్తి చేస్తూ రైతులకు పెట్టుబడి సహాయం అందే విధంగా చూస్తున్నామని, ఆయిల్ ఫామ్ సాగులో ఇప్పటివరకు 101 ఎకరాలలో మొక్కలు నాటినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, తహసిల్దార్ రాణి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మోటపోతుల అయిలయ్య, ఎంపీటీసీలు తెడ్ల ఓదేలు, ఎక్కేటి సంజీవరెడ్డి, దాంసాని విజయకుమార్, దరుగుల రమ, ఎంపీఓ వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ అధికారిని గుర్రం రజిత, మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్, వైద్యాధికారి తులసీదాస్, ఏపీఎం రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలి

### - అధికారుల గైర్హాజర్ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**

జిల్లా అధికారులు ప్రజావాణి కి తప్పని సరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. సోమవారం రోజున %×ణూజ% సమావేశ మందిరంలో ప్రజా వాణి కార్యక్రమాన్ని నిర్వహించి పలు సమస్యలపై దరఖాస్తు దారుల నుండి అర్జీలను స్వీకరించారు. ఆ సమయంలో అనేక శాఖల జిల్లా అధికారులు ప్రజావాణికి హాజరు కాలేదు. ఈ విషయాన్ని గమనించిన కలెక్టర్ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని, ద్వితీయ శ్రేణి అధికారులు, సిబ్బందిని హాజరవుతున్నట్లు గమనించడం జరిగిందని, ఇకముందు జిల్లా స్థాయి అధికారులు గైర్హాజరు అయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజావాణిలో భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు,గృహలక్ష్మి, రెండు పడక గదుల ఇండ్లు కేటాయింపు, పింఛన్లు మంజూరు, తదితర అంశాలపై ( 46)



దరఖాస్తులు రావడం జరిగాయని తెలిపారు. రాష్ట్రస్థాయి లో జరిగే ప్రజావాణిలో జిల్లా కు సంబంధించి ఇప్పటివరకు ఐదు విడతల్లో 90 అర్జీలు వచ్చాయని తెలిపారు. ఇందులో 58 అర్జీలకు సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి జవాబు సమర్పించడం జరిగిందని, మిగతావి పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. ఆయా అర్జీలకు సంబంధించిన క్లుప్తంగా వివరణలు దరఖాస్తు దారునికి పంపుతూ కలెక్టరేట్ కార్యాలయానికి ప్రతిని పంపించాలని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర స్థాయి అర్జీలకు సంబంధించిన వివరాలు రిజిస్టర్ లో నమోదు చేయాలని, అర్జీల పై తీసుకున్న చర్యలు ఆ రిజిస్టర్ లో నమోదు చేయాలని అన్నారు. ప్రజావాణి అనంతరం సమన్వయ సమావేశం లో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మామిడి, పసుపు, నువ్వుల పంటల సాగు ఎక్కువగా ఉన్నందున ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ల స్థాపనకు ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారుచేయాలని వ్యవసాయం, ఉద్యానవనం, పరిశ్రమల శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాలో పండిస్తున్న మామిడి రైతులకు అవగాహన కల్పించి బ్రాండెడ్ మామిడి ఇతర ప్రాంతాలకు ఎక్స్పోర్ట్ చేసే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. జిల్లాలోని రైతులకు అదనపు ఆదాయ మార్గాల క్రింద కూరగాయల సాగుకు ప్రోత్సహించాలని ఉద్యానవన అధికారులకు సూచించారు. రానున్న సమ్మక్క సారలమ్మ జాతరకు జిల్లా నుండి వెళ్ళే భక్తులకు ఆర్టీసి బస్సులను నడిపించాలని ఆర్టీసి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీఓ రాజేశ్వర్, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నరేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి హన్మంతు రావు, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.




## పరామర్శ

**సూర్య మేడిపల్లి**



మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎంపీటీసీ ఏనుగు రమేష్ రెడ్డి తల్లి మల్లవ్వ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను బీ అర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి సోమవారం రోజు పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయనవెంట మాజీ సర్పంచులు కాసర్ల సురేష్,చిట్యాల సురేష్,సింగిరెడ్డి నరేష్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ ఏనుగు ఆదిరెడ్డి, రాఘవరెడ్డి,శ్రీకాంత్,రాజేశ్వర రెడ్డి,ఎండీ అజీమ్,శ్రీధర్ గౌడ్,శ్యామ్ లు ఉన్నారు. ప్రెస్ క్లబ్ సభ్యుల పరామర్శ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏనుగు రమేష్ రెడ్డి తల్లి మల్లవ్వ ఇటీవల మరణించగా ఏనుగు రమేష్ రెడ్డి కుటుంబాన్నీ సోమవారం రోజు ఉమ్మడి మేడిపల్లి, బీమారం రెండు మండలాల ప్రెస్ క్లబ్ సభ్యులు సోమవారం రోజు కలిసి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ నోముల నరసింహ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ మార్గం మహేష్,ప్రధాన కార్యదర్శి పుప్పాల రామ్ రెడ్డి,కార్యదర్శి నీలగిరి ప్రవీణ్, కోశాధికారి ఎదులాపురం దయాకర్,కార్య వర్గ సభ్యులు మామిడి ఆంజనేయులు, కుందారపు ప్రభాకర్,ఎండీ రహీం,గొడిక సాయి కృష్ణ,బోంగొని మల్లేశం గౌడ్,చిరుమళ్ల వజ్ర లింగం,మారంపెల్లి సురేష్,పల్లి కొండ గణేష్,పుళ్లురి దేవయ్య,వెల్మల చిరంజీవి,ఎండీ రఫీ లు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్

**సూర్య గొల్లపల్లి**



గొల్లపెల్లి మండల కేంద్రంలో సోమవారం రోజున ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సోమవారం పర్యటించారు. పలు సిసి రోడ్లకు సంబందించిన 50 లక్షల విలువ గల పనులకు శంకుస్థాపన చేసి అనంతరం మండల కేంద్రానికి చెందిన తాండ్ర జీవన్ కుటుంబాన్ని పరామర్శించి ఎల్లవేళలా తోడుగా ఉంటానని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. గొల్లపెల్లి గ్రామానికి సంభదించిన పనులకి 50 లక్షల విలువ గల నిధులను విడుదల చేసినా ప్రభుత్వ విప్ ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గొల్లపెల్లి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియ జేశారు. ఇట్టి కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ సర్పంచ్ ముస్కు నిశాంత్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నేరెళ్ళ మహేష్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఓర్సు విజయ్, ఆవుల ప్రవీణ్ యాదవ్, బీసీ సెల్ అధ్యక్షులు ఇడగోటి సురేందర్, చెవులమద్ది గంగాధర్, నక్క విజయ్, గురిజాల బుచ్చిరెడ్డి, చెవులమద్ది విక్రమ్, చెవులమద్ది రమేష్, మద్దూరి నవీన్, కచ్చు మల్లయ్య, జెరిపోతుల రాజేష్, జెరిపోతుల అనిల్ పాల్గొన్నారు.



## మెట్ పల్లి లో మున్సిపల్ కార్యాలయం ముట్టడి

**సూర్య, మెట్ పల్లి**

పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం కమిషనర్ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం మాట్లాడుతూ ఎమ్మెల్యే ఇంట్లో ఎంత మంది పనిచేస్తున్నారు, అలాగే ఫామ్ హౌస్ లో ఎంతమంది పని చేస్తున్నారో వివరాలు తెలుపాలని కమిషనర్ నీ కోరారు. అనంతరం వివరాలని కలెక్టర్ కి పంపాలని కోరారు. కార్మికులను రికవరీ చేసుకుని మున్సిపల్ విధుల్లో చేర్చుకోవాలని,అలాగే గతంలో మాజీ ఎమ్మెల్యే ఇంట్లో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన జీతభత్యాలను మాజీ ఎమ్మెల్యే ద్వారా రికవరీ చేసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై కఠినమైన చర్యలు తీసుకోకపోతే ముందు ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు రామరాజయ్య, ఎం.డి షకిర్, మర్రి సహదేవ్, రాజేష్, చర్లపల్లి రాజేశ్వర్గౌడ్, మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, పట్టణ యూత్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, అందే మారుతి, ఎస్సీ సెల్ నాయకులు పొట్ట ప్రేమ్, ఉల్లెందుల రమేష్, కొమ్ముల తిరుపతిరెడ్డి, ముకిం, కంబ సురేష్, షేక్ మహమ్మద్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు కు ఎంపిక మొ కేనా పల్లి సతీష్

**సూర్య ఎండపల్లి**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు -2024 సంవత్సరానికి ఎం .ఆర్ .పి .ఎస్ జగిత్యాల డిస్ట్రిక్ జనరల్ సెక్రెటరీ, మొకేనపల్లి సతీష్ ఎంపికైనట్లు జాతీయ అవార్డు కమిటీవారు ప్రకటించారు. అవార్డ్ సెలక్షన్ కమిటీ చైర్మన్ బి.ఎస్.ఏ జాతీయ అధ్యక్షులు నల్ల రాధ కృష్ణా, సోమవారం అవార్డు ఆహ్వాన పత్రాన్ని హైదరాబాద్ లోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో అందజేసారు.ఈ సందర్భంగా నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్ .సి,ఎస్.టి, బి ,సి మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి ఏట ప్రజా ఉద్యమకారులకు సంఘ సేవకులకు రచయితలకు ,కవులకు స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజేయనునట్లు తెలియ జేసారు. సౌత్ ఇండియాలోని 6 రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ ,తమిళ నాడు ,కేరళ,కర్ణాటక%డ% పుదిచ్చేరి రాష్ట్రల నుండి సుమారుగా 600 మంది డేలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్ కి హాజరవుతారని తెలియజేసారు. ఈ అవార్డ్ లెటర్ అందజేసిన వా రు .బి ఎస్.ఏ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యం.యం. గౌతమ్ , రాష్ట్ర కో ఆర్డినేటర్ హనుమండ్ల విష్ణు అవార్డు సెలన్షన్ కమిటీ పరపెల్లి రాజమల్లయ్యపాల్గొన్నారు.

## నిందితుల పై వెంటనే చర్యలు తీసుకోవాలి

### - ఏబీవీపీ నగర కార్యదర్శి మడవేని సునీల్

**సూర్య, కోరుట్ల టౌన్:**



భువనగిరిలో పదోవ తరగతి విద్యార్థుల మృతిపై అనేక అనుమానాలు కలుగుతున్నాయని, విద్యా ర్థుల వసతి గృహాలోకి ఆటో డ్రైవర్లు ఎలా ప్రవేశిస్తారని, ఆటో డ్రవర్లను వార్డెన్ వసతి గృహాల్లో ఎలా అనుమతించరని, నిందితుల పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నగర కార్యదర్శి మడవేని సునీల్ డిమాండ్ చేసారు. సోమవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కోరుట్ల శాఖ ఆధ్వర్యంలో స్థానిక కాలేజీ చౌరస్తా వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదే పదే పిర్యాదు చేసిన వార్డెన్ ఎందుకు చర్యలు తీసుకోలేదు. వసతి గృహాల్లో భద్రత వైఫల్యం స్పష్టంగా కనిపిస్తుంది. దీనిపై ప్రభుత్యం ఎందుకు స్పందించడం లేదని, ప్రభుత్యం ఏర్పడి ఇన్ని రోజులు గడుస్తున్న విద్యా శాఖకు మంత్రి ఎందుకు లేదని ప్రశ్నించారు. మరణించిన విద్యార్థులకు కుటుంబానికి వెంటనే న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి మాసం వినయ్ ,రాఘవేంద్ర, మని ,గంగ సాగర్ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ తోట సందర్శన

**సూర్య జగిత్యాల టౌన్**



జగిత్యాల రూరల్ మండలం సోమన్ పల్లి గ్రామంలో గొంటి మొగిలి రైతు ఆయిల్ పామ్ తోట ను ఏ ఈ వో సంధ్య రైతుల తో కలిసి సోమవారం సందర్శించారు. ఆయిల్ పామ్ లో పాటించవలసిన యాజమాన్యపద్ధతులు సస్యరక్షణ చర్యలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గొంటి మొగిలి , కోస్నాజగ్గరెడ్డి ,నీలం గంగయ్య, మామిడిపెల్లి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల మధ్య నుంచి వైన్ షాప్ తొలగించండి...

### - కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన మహిళలు...

### - అక్కడ వేరే ఇష్యూ ఉంది అంటూ దాటవేసేందుకు ప్రయత్నం చేసిన ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

తమ ప్రాంతంలో జనావాసాల మధ్య ప్రభుత్వ%శీ% ఏర్పాటు చేసిన వైన్స్, పర్మిట్ రూమ్ ల వల్ల మహిళలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే వాటిని అక్కడ నుంచి తొలగించాలని మహిళలు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో 22వ వార్డులోని బైపాస్ రోడ్ లో షాప్ నంబరు 4 ఏర్పాటయింది. దానికి అనుబంధంగా అదే ప్రాంతంలో పర్మిట్ రూముని కూడా నిర్వాహకులు ప్రారంభించారు. నిత్య%శీ% ఆ ప్రాంతంలో మందుబాబులు రోడ్డుపైనే మద్యం సేవిస్తూ మహిళలను, బాలికలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని సాయంత్రం అయిందంటే ఆ



ప్రాంతం నుండి వెళ్లాలంటేనే తీవ్రభయాందోళనకు గురవుతున్నామని ఫిర్యాదు చేసిన బాధిత మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే చాలాసార్లు వైన్స్ యాజమాన్యం దృష్టికి సమస్యను తీసుకువచ్చినప్పటికిని వారు ఏ మాత్రం స్పందించకపోవడంతో సోమవారం ప్రజావాణి సందర్భంగా మహిళలు వైన్స్ షాప్ పర్మిట్ రూములపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. వెంటనే ఆ ప్రాంతం నుండి షాపులను తొలగించాలని వారు డిమాండ్ చేశారు. లేనిచో మహిళలందరూ ఏకమై వైన్ షాపును అక్కడి నుంచి తామే తొలగిస్తామంటూ హెచ్చరించారు. ఇదే విషయమై సంబంధిత ఎక్సైజ్ అధికారి వివరణ కోరగా అక్కడ స్థానికంగా వేరే విషయం ఉంది దాని వల్లే మహిళలు ఈ విధంగా చేస్తున్నారంటూ సమస్యను తేలికగా కొట్టి పారేశారు. అధికారి మాట్లాడిన చులకన మాటల పట్ల ఆగ్రహం వ్యక్తం చేసిన మహిళలు వెంటనే సమస్య పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఎక్సైజ్ అధికారిని మరోసారి హెచ్చరించారు.

# అన్నా" అనే పదానికి ఆయనే ఆదర్శం..

### - అరేయ్..తమ్మి అనే పిలుపు ఆయనకే సొంతం..

### - శోక సంద్రంలో బిరుదు తమ్ముళ్లు - సుల్తానాబాద్ కు తరలివస్తున్న వేలాది బిరుదు తమ్ముళ్లు.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

పెద్దపల్లి నియోజకవర్గంలో ప్రస్తుతం, గతంలో ప్రజాప్రతినిధులుగా కొనసాగిన వారిలో అత్యధికంగా పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు శిష్యులే. నియోజకవర్గంలో వేలాదిమందిని అరేయ్ తమ్మి బాగున్నావా అంటూ ఆప్యాయతగా పిలిచే వ్యక్తి ఒకే ఒక్కడు బిరుదు రాజమల్లు. అజాతశత్రువుగా తన పార్టీ అయినా, ప్రతిపక్ష పార్టీ అయినా అరేయ్ తమ్మి బాగున్నావా? ఏం చేస్తున్నావు అంటూ పిలుస్తూ ప్రతి ఒక్కరిని పలకరించే ఏకైక వ్యక్తి బిరుదు రాజమల్లు. వేలాదిమంది చిన్న ,పెద్ద తారతమ్యం లేకుండా అన్న అంటూ ఆప్యాయతగా పిలుచుకునే అన్న బిరుదు రాజమల్లు ఇక లేరు అని తెలిసిన వెంటనే నియోజకవర్గంలో వేలాది మంది నాయకులు కార్యకర్తలు శోకసంద్రంలో మునిగిపోయారు. అనారోగ్యంతో మృతి చెందిన బిరుదు రాజమల్లు ఇక లేరు అని తెలవగానే



కడసారి అన్నను చూసుకోవాలనే బాధతో వేలాదిమంది వివిధ పార్టీల కార్యకర్తలు సుల్తానాబాద్ కు తరలి వెళ్తున్నారు. అన్నా ..అని పిలిస్తే నేను ఉన్నానంటూ ముందుకు వచ్చి కష్టసుఖాల్లో పాలుపంచుకునే బిరుదు రాజమల్లు అన్న లేడని వేలాదిమంది కన్నీళ్లు పెడుతున్నారు. సుల్తానాబాద్ గ్రామపంచాయతీలో కారోబార్ గా చిరు ఉద్యోగంతో జీవనాన్ని ప్రారంభించి ఎన్టీఆర్ అభిమాన సంఘం ను స్థాపించి సర్పంచ్ గా, ఎల్ ఎం బి బ్యాంకు చైర్మన్ గా, మండల ప్రజా పరిషత్ అధ్యక్షునిగా, ఎన్టీ రామారావు ప్రియ శిష్యునిగా, ఎమ్మెల్యేగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా అంచలంచెలుగా ఎదిగి బడుగు బలహీన వర్గాల అణగారిన వర్గాల మనిషిగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా లో పేరు తెచ్చుకొని ప్రజల మనిషి ఇలా ఉండాలని అందరికీ ఆదర్శంగా నిలిచారు. బిరుదు నాయకత్వంలో ఎమ్మెల్యేగా ఎంతో మంది ఎంపీపీలుగా, జడ్పిటిసిలుగా, సర్పంచ్ లుగా ,ఎంపీటీసీలుగా, సింగిల్ విండో చైర్మన్లుగా, మార్కెట్ కమిటీ చైర్మన్ లుగా, పాలకవర్గ సభ్యులుగా రాజకీయ భవిష్యత్తును కల్పించిన మహా నాయకుడు బిరుదు రాజమల్లు. నిరుపేదలైన ఎంతోమంది కి ఉద్యోగ అవకాశాలు కల్పించి స్థిరపడేలా చేర్చిన ఘనత ఆయనకే దక్కుతుందని అభిమానులు పేర్కొంటున్నారు.బిరుదు ప్రేమ, సేవలు కాంగ్రెస్ పార్టీకి, కార్యకర్తలకు తీరని లోటని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం వ్యక్తం చేస్తున్నారు.



# సూర్య పెద్దపల్లి

## ఉత్తమ విలేకరిగా అవార్డు అందుకున్న జబ్బార్ ఖాన్

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ సీనియర్ పాత్రికేయుడు ఎండీ.జబ్బార్ ఖాన్ ఉత్తమ విలేఖరిగా అవార్డు అందుకున్నారు. గోదావరి ఖనిలో ప్రముఖ డాన్స్ మాస్టర్ దేవా ఆధ్వర్యంలో బిట్ బిట్ డాన్స్ అకాడమీ వారు నిర్వహించిన 2024 తెలంగాణ రాష్ట్ర పురస్కార అవార్డును అందుకున్నారు. జబ్బర్ ఖాన్ గత 30 సంవత్సరాలుగా 1993 నుండి వివిధ పత్రికల్లో కథనాలు, వ్యాసాలు, వార్తలు రాసి ప్రజల మన్నలను పొందారు. దీంతో బిట్ బిట్ డ్యాన్స్ అకాడమీ వారు గుర్తించి ఆయనను శాలువాతో సత్కరించి, షీల్డ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్,జబర్దస్త్ వెంకీ, మంకీ ఆట మల్లేష్, దయానంద్ గాంధీ, యూట్యూబ్ వర్షిని ప్రశాంత్, అంతడుగుల నాగరాజు, రాజేందర్, సునీల్, భూపల్లి జ్యోతి, డాక్టర్ మేకల శరణ్య మారుతి పాల్గొన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు, టిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు కిషన్ రెడ్డి, బిజెపి మండల శాఖ అధ్యక్షుడు అజయ్ తోపాటు డాక్టర్ ఖాన్, ఆహాద్ అన్వర్, జాఫర్, ఖాదర్, వాజిద్,ఆజర్, సుహేల్, దండే సదయ్య, మతిన్ ఖాన్ రఫీక్, పెండ్యాల రాజు, తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రాజెక్టు లు కేంద్రానికి అప్పగించేందుకు కుట్ర...

### -ఇచ్చిన హామీలు నెరవేర్చలే

### - మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్

**సూర్య-పెద్దపల్లి రూరల్**



తెలంగాణలోని ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని రాష్ట్ర మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్ లు ఆరోపించారు. మండలంలోని రాఘవపూర్ ఓ ఫంక్షన్ హాల్ లో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ కార్యకర్తల విస్తృత సమావేశం కు మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి కొప్పుల ఈశ్వర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రులు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలం అయ్యిందని విమర్శించారు. ఇప్పటివరకు రైతుబంధు కూడా రైతుల ఖాతాల్లోకి జమ చేయలేదని , అలాగే రైతు రుణమాఫీ కూడా చేయలేదని అన్నారు. యాసంగిలో పంట సాగు తగ్గిందని, కరెంటు కోతలు మొదలై రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు . బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రజల పక్షాన నిలబడి హామీలు అమలయ్యేంతవరకు పోరాటం చేయాలని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. నాగార్జునసాగర్ తెలంగాణలో, శ్రీశైలం ఆంధ్రాలో ఉందని ఇప్పటి వరకు నీటి వాటాల పంపకాలు జరగలేదని అన్నారు. ప్రభుత్వం ను ప్రశ్నించిన వారి పై మీడియా రక్కసిగా వ్యవహరిస్తుందని, ప్రగతి భవన్ ముందు ఆటో తగాలబెడితే పత్రికల్లో, ఛానల్ లలో వేయలేదని, అదే బి ఆర్ ఎస్ చేస్తే పొద్దాంత ఛానల్ లు, పత్రికల్లో పెద్ద అక్షరాల తో రాస్తారని విమర్శించారు. అనంతరం కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన పాస్వపర్తి సంతోష్ మరణించగా వారి కుటుంబానికి బి ఆర్ ఎస్ పార్టీ ప్రమాద భీమా 2 లక్షల చెక్కును మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్, ప్రభుత్వ విప్ చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ , జడ్పీ చైర్మన్ పుట్ట మధు, జెడ్పిటిసిలు, ఎంపీపీలు మండల అధ్యక్షులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా పంచముఖ హనుమాన్ వార్షిక మహోత్సవం.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలోని శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయ ప్రథమ వార్షికోత్సవాన్ని ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి కలశ గణపతి పూజ, పుణ్యావచనము, అష్టోత్తర, కలశ,పంచామృత, పలాభిషేకము. ఫల పుష్ప, బిల్వార్చన, శ్రీ హనుమాన్ యజ్ఞము, మంగళ నీరాజనం తదితర పూజా కార్యక్రమాలను గ్రామ పురోహితులు మల్లోజుల ప్రవీణ్ శర్మ ,వల్లూరి సతీష్ శర్మ ,వల్లూరి మహేష్ శర్మలు ఘనంగా నిర్వహించారు. భక్తుల రామ నామ స్మరణ భజనలు, కీర్తనలతో పెగడపల్లి గ్రామం మారుమ్రోగింది. భక్తులకు పురోహితులు తీర్థప్రసాదాలు అందించారు. ఆలయ అభివృద్ధి కమిటీ భక్తులకు అన్నదానం తో పాటు వసతులు కల్పించారు. మహిళలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జేఎన్టీయూలో డ్రోన్ లపై జాతీయ సెమినార్

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ లోని మంథని జేఎన్టీ యూహెచ్ యూనివర్సిటీ ఇంజనీ రింగ్ కళాశాల మెకానికల్ బ్రాంచ్ అధ్వర్యంలో రెండు రోజుల పాటు డ్రోన్ ల పై జరిగే జాతీయ స్థాయి వర్క్ షాప్ సోమవారం ప్రారంభమయ్యింది. కళాశాల ప్రిన్సిపాల్ డా. చెరుకు శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆర్జీ–3 ఏరియా ఏ.జీ.ఎం పాలపర్తి ఎలీషా ముఖ్య అతిథిగా, ఆర్జీ–2 ఏరియా వర్క్ షాప్ డీ.జీ.ఎం ఎర్రన్న గౌరవ అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎలీషా మాట్లాడుతూ కళాశాల పక్కనే 55 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ఉందని, దీని ప్లేట్లు మనుష్యులతో క్లీన్ చేయడం ఇబ్బందిగా ఉందని, డ్రోన్ల సహాయంతో ఎలా క్లీన్ చేయాలో విద్యార్థులు పరిష్కారం చూపించాలన్నారు. దీని పై ప్రయోగాలు చేయాలని, ప్రాజెక్టు చేపట్టాలని సూచించారు. నేడు దేశంలో వ్యవసాయంతో పాటు దేశ సరిహద్దుల్లోనూ కాపల కై డ్రోన్లు ఉపయోగిస్తున్నారని , దీనిపై వర్క్ షాప్ నిర్వహించి విద్యార్థులు అవగాహన పొందడం సంతోషంగా ఉందన్నారు. కళాశాలలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని చక్కటి ఇంజనీర్ గా మారాలన్నారు. ప్రిన్సిపల్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఎలిషా ఇచ్చిన అవకాశాన్ని విద్యార్థులు ఛాలెంజ్ గా తీసుకొని సోలార్ ప్లేట్లు క్లీనింగ్ సమస్యపై మూడు బ్యాచులుగా ఏర్పడి పరిష్కారం చూపించాలన్నారు. రెండు రోజులపాటు జరిగే వర్క్ షాప్ లో స్పేస్ చేంజ్, సంస్థ డ్రోన్ ల వినియోగం, అసెంబ్లింగ్ చేయడం, ప్రాక్టికల్ గా విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. విద్యార్థులు రెండు రోజుల్లో 25 డ్రోన్లను తయారు చేసి ఎగరేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపరిండేంట్ రవి కుమార్, స్పేస్ చేజ్ డైరెక్టర్ పియుష్ ఘా, టీమ్ సభ్యులు హర్వరి దినేష్ తక్కరి, హేమంత్ ఉత్కృష్ట కుమార్ ఝా, ఫ్యాకల్టీ సలహాదారు స్వప్న, స్టూడెంట్ కో–ఆర్డినేటర్ ఈశ్వర్, హర్షిత, సిరిసిల్ల, హైదరాబాద్, హార్టికల్చర్, మెకానికల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## విదేశీ ఉద్యోగ నియామకాలపై అవగాహన

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జర్మనీలో నర్సింగ్ విదేశీ ఉద్యోగ నియామకాలను సులభతరం చేయడానికి టామ్ కాం ద్వారా ఫిబ్రవరి 7న ఉదయం 10–30 గంటలకు హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం, కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ కింద రిజిస్టర్డ్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ అయిన తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ ( టామ్ కాం) అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. 22 నుండి 35 సంవత్సరాల వయస్సు ఉన్న బి.ఎస్సీ అర్హత గల నర్సింగ్ గ్రాడ్యుయేట్లు, జి.ఎన్.ఎం. డిప్లొమా హోల్డర్లు జర్మన్ భాషా తరగతులలో చేరడానికి ఈ అవగాహన కార్యక్రమం ఎంపిక ప్రక్రియకు హాజరు కావచ్చునని, ఎలాంటి ముందస్తు పని అనుభవం లేని ఫ్రెషర్లు కూడా దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. ఆసక్తి గల నర్సింగ్ అభ్యర్థులు సెల్ నంబర్ 9908830438 నందు సంప్రదించాలని, లేదా టామ్ కాం యాప్‌తో నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం www.tomcom.telangana.gov.in వెబ్ సైట్ ను సందర్శించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు తెలిపారు.

## టెన్త్ లో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యం.

**సూర్య ఓదెల**

పదవ తరగతి విద్యార్థుల లలో ఉత్తీర్ణత శాతాన్ని పెంచడం కోసం, పది జి పి ఏ సాధించే దిశగా ఏర్పాటుచేసిన ప్రేరణ తరగతులను శుక్రవారం రోజు ఓదెల జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో మండల విద్యాధికారి ఆరే పల్లి రాజయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన ఆరు పాఠశాలల చెందిన 120 మంది విద్యార్థులకు ప్రేరణ తరగతులను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న మండల తహసిల్దార్ యాకన్న, ఎంపీడీవో సత్తయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పరీక్షలు బాగా రాయాలని కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని, పెద్దపల్లి జిల్లాలో ఓదెల మండలాన్ని ప్రథమ స్థానంలో ఉండేలా కృషి చేయాలన్నారు. 10 జి పి ఏ లక్ష్యంగా విద్యార్థులు చదవాలని, ప్రతిరోజు ప్రత్యేక తరగతులకు తప్పనిసరిగా హాజరు కావాలని ఎంఈఓ రాజయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు వి పద్మ, బి సాంబయ్య, ఏసుదాసు, సి హెచ్ నిర్మల, ఎస్ పురుషోత్తం, సి హెచ్ ఆగయ్య, కే జీ బీ వీ ఉపాధ్యాయిని అష్రఫ్ జహానా పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలనీ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ పెద్దపల్లి ఆర్డీవో సి.హెచ్. మధుమోహన్ తో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## అదనపు కలెక్టర్ కు వినతి....

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలం లోని పెద్దబొంకూర్ గ్రామంలో కోతుల బెడదతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని, దీని పై చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అరుణ శ్రీ కి గ్రామస్థులు మిట్టపల్లి శ్రీనివాస్ సోమవారం వినతి పత్రం అందజేశారు. కోతులు కరిచిన సంఘటన లు ఉన్నాయని, గ్రామంలో కోతులు తిరగకుండా చూడాలని వినతిపత్రం లో కోరారు.

# ప్రజా ఆకాంక్షలే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుంది.

## - జయ జయహే గీతం కు రాష్ట్రగీతంగా మార్చడం హర్షనీయం

**సూర్య జగిత్యాల టౌన్**

ప్రజా ఆకాంక్షలు నెరవేర్చడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని, ఇందులో భాగంగానే ఉద్యమ సమయంలో ఉవ్వెత్తున ఎగిసి, స్వరాష్ట్రంలో నిరధారణకు గురైన జయ జయహే గీతాన్ని, రాష్ట్రగీతంగా మార్చడం హర్షనీయమని మహిళా కాంగ్రెస్ జగిత్యాల జిల్లా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి అన్నారు. జగిత్యాల పట్టణంలోని ఇందిరా భవన్ ఆవరణలో రాష్ట్ర గీతంగా జయ జయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతంగా మార్చడం తో టి ఎస్ కు బదులు నెంబర్ ప్లేట్ లను టి జి గా మార్చడం, గ్రూప్ పరీక్ష నిర్వహణ, షుగర్ ఫ్యాక్టరి పునరుద్దరణ తో పాటు కులగనన వంటి ప్రజా హర్షాతిరేక నిర్ణయాలను రాష్ట్ర క్యాబినెట్ అమోదించడం పట్ల టపాసులు కాల్చి, స్వీట్లు. పంచి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గిరి నాగ భూషణం గారు మాట్లాడుతూ ప్రముఖ కవి అందెశ్రీ రాసిన తెలంగాణ రాష్ట్ర గీతం లిజయ జయహే తెలంగాణ జనని జయ కేతనంలి రాష్ట్ర గీతంగా ఎంపిక చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వ, రాష్ట్ర క్యాబినెట్ కు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం తెలంగాణ రాష్ట్రం అని, యావత్ ప్రజనీకం



పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణ లో అధికారం లోకి వచ్చిన బీఅర్ఎస్ పార్టీ పదేళ్లు అధికారం లో ఉండి, ప్రజా ఆకాంక్షలు తుంగలో తొక్కి, కేవలం వాటిని ఒక నినాదాలుగా మార్చిన పరిస్థితి రావడం దురదృష్టకరం అన్నారు. ఉద్యమ సమయంలో ఇచ్చిన హామీలు, ఉద్యమ ఆకాంక్షలు పక్కన పెట్టిన టీఆరెఎస్ ప్రభుత్వం , కేవలం వాళ్ళ ఆకాంక్షలు నెరవేర్చుకోవడం కోసమే పదేళు ప్రాకులాడారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి పడ్డ సందర్భంగా ప్రతి గొంతు జయ జయహే తెలంగాణ అని నినదించిందని, ఉద్యమ సమయంలో తెలంగాణ లోని ప్రతి ప్రభుత్వ విద్యా సంస్థలో ఈ గీతం రాష్ట్ర గీతంగా ఆలపించారని గుర్తు చేశారు. జూన్ 2 2014 న ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన అధికారిక గీతంగా గుర్తింపు ఇవ్వకపోవడం విచారకరం అన్నారు. బీఆరెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక 2021 లో అసెంబ్లీ సాక్షిగా జయ జయహే గీతం అధికారికంగా మార్చారా అనే ప్రశ్నిస్తే సీఎం కేసీఆర్ ఆ పాటకు రాష్ట్ర గీతంగా గుర్తింపు ఇవ్వలేదని సమాధానం ఇవ్వడం ఉద్యమ ఆకాంక్షల అమలుపై గత ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. ప్రభుత్వం మారి ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ అధికారం లోకి వచ్చాక నియంత పాలన నుండి నీదే పాలన అన్నట్టుగా ప్రజా పాలనా దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుందన్నారు. ఇప్పటికే ఇచ్చిన ఆరు గ్యారంటీ లలో రెండిటిని అమలు చేసిందని,మరో రెండు గ్యారంటీ లైన ఉచిత కరెంట్, 500/-లకే సిలిండర్ తో పాటు షుగర్ ఫ్యాక్టరి పునరుద్దరణ, గ్రూప్ పరీక్షలు నిర్వహణ ప్రజపకార కార్యక్రమల అమలు దిశగా ముందుకు సాగుతుందన్నారు. స్వరాష్ట్ర సాధనలో ఉద్యమ ఆకాంక్షలకు ప్రతి రూపంగా నిలిచినా జయ జయహే గేయం స్వరాష్ట్రం లో అదరణ కరువు అవడం కేసీఆర్, గత ప్రభుత్వం ఆలోచన ధోరణికి నిదర్శనంగా భావించాలన్నారు. ప్రజా ఆకాంక్షలు నెరవేర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం కు ప్రజలంతా అండగా ఉంటూ, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో 15-16 స్థానాలు కాంగ్రెస్ పార్టీకి కట్టబెట్టాలని యావత్ తెలంగాణ ప్రజనీకానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో గిరి నాగ భూషణం , కళ్లెపెల్లి దుర్గయ్య, గుండా మధు , గాజుల రాజేందర్ , బీరం రాజేష్ , కమటాల శ్రీనివాస్, రబిందర్ రెడ్డి, బొల్లి శేఖర్, పెద్దులు , రాంప్రసాద్ శర్మ , గంగా రెడ్డి, పూర్ణ చందర్ రెడ్డి, భాష ప్రకాష్, రాజి రెడ్డి, పాల్గొన్నారు.

## దళిత బంధు నిధుల విడుదలపై కాంగ్రెస్ వైఖరి తెలపాలి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ నియోజకవర్గంలో రెండో విడత దళిత బంధు నిధుల విడుదలపై కాంగ్రెస్ పార్టీ వైఖరి తెలపాలని బిజెపి ఎస్సీ మోర్చా తూర్పాటి రాజు అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలోని వీణవంక మండలం, జమ్మికుంట పట్టణంలో దళిత బంధు రెండో విడత రానందున ఇద్దరు ఆత్మహత్యాయత్నంనకు పాల్పడడం చాలా బాధాకరం అని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం ఉప ఎన్నిక సందర్భంగా తీసుకొచ్చిన దళిత బంధు పథకాన్ని ఈరోజు నిర్వీర్యం చేయడం సరికాదని అన్నారు. దళితులు ఎవరు కూడా దళిత బంధు రాదేమోనని అపోహకు గురై ఆత్మహత్యయత్నానికి పాల్పడవద్దని కోరారు. ప్రతి ఒక్కరు ధైర్యంగా ఉండి దళిత బంధు సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, అకౌంట్ లో డబ్బులు ఉండి ఎన్నికల ముందు కోడ్ రావడం వల్ల కొంత జాప్యం జరిగిందని, ఎన్నికలు అయిపోయి రెండు నెలలు అవుతున్నప్పటికీ ఈ ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయం అన్నారు. ఈ సంఘటనలపై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి స్పందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు బోరగాల సారయ్య, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రావుల వేణు, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి వోడ్నాల విజయ్, ఎస్సి మోర్చా ఉపాధ్యక్షులు తూర్పాటి రాజశేకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినీల మృతిపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలి

### - ఏబివిపి

**సూర్య, హుజురాబాద్**

భువనగిరి హాస్టల్ లో చదువుకునే విద్యార్థినిల మృతిపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలని, మృతికి కారణమైన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని హుజురాబాద్ ఏబివిపి కార్యదర్శి గోస్కుల అజయ్ అన్నారు. సోమవారం హుజురాబాద్ లో ఆయన మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థుల మృతిపై అనేక అనుమానాలు కలుగుతున్నాయని, వారి మృతిపై సమగ్ర దర్యాప్తు చేయాలని అన్నారు. వసతి గృహం లోకి ఆటో డ్రైవర్లు ఎలా ప్రవేశిస్తారని ఫిర్యాదు చేసినప్పటికీ వాడిని ఎందుకు పట్టించుకోలేదని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటి వరకు విద్యాశాఖకు మంత్రి లేడని ఇది చాలా ఘోరమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య పట్ల సరైన ప్రాధాన్యత ఇవ్వకపోవడం వల్లనే ఆ శాఖకు మంత్రిని ఇప్పటి వరకు ప్రకటించలేదని అన్నారు. బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి అరుణ్, సాయి, హాస్టల్ కన్వీనర్ విజయ్, శ్రావణ్, రాణి, రచన, శ్రీకాంత్, అరయ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా నిలిచిన తోటి స్నేహితులు

### - పదవ తరగతి క్లాస్ మెంట్ కుటుంబానికి రూ. 35 వేల విరాళం అందజేత

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రానికి చెందిన గెల్లు అశోక్ యాదవ్ జనవరి 26న అనారోగ్యంతో మృతి చెందారు. కాగా జెడ్పిఎస్ఎస్ వీణవంక పాఠశాలలో 2000 - 2001 సంవత్సరంలోని తోటి పదవ తరగతి విద్యార్థులు మానవత దృక్పథంతో గెల్లు అశోక్ యాదవ్ కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసీ, మృతుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. తోటి స్నేహితుని కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో 35 వేల రూపాయల విలువ గల ఫిక్స్ బాండ్ డిపాజిట్ వీణవంక కో ఆపరేటివ్ బ్యాంక్ లో చేయించి, సోమవారం దశదినకర్మ రోజు గెల్లు అశోక్ యాదవ్ సతీమణి గెల్లు కోమల, ఇద్దరు కుమారులకు ఫిక్స్ డిపాజిట్ బాండ్ అందజేశారు. అనంతరం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన పదవ తరగతి మిత్రుడు అంబాల రాజేష్, కుటుంబ సభ్యులు ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయాలు కాగా, వారి కుటుంబాన్ని పదవ తరగతి మిత్రులు పరమర్శించి, వారి కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అమృత ప్రభాకర్, ఓరేం పూర్ణచందర్, ముద్దెర శ్రీనివాస్, దాసరపు అంకూస్, ఐలవేణి రామన్న, ముజ్జమిల్, గిరవెన రవీందర్, బబ్బూరి శ్రీనివాస్, బత్తుల తిరుపతి, కర్ర కోమల్ రెడ్డి, అంబాల నర్సింగ్, రెడ్డి రాజుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష ఇంటర్నేషనల్ స్కూల్ నూతన బ్రాంచ్ ప్రారంభం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం రాజేంద్రనగర్ లోని పిల్లర్ నెంబర్ 207 సమీపంలో లక్ష ఇంటర్నేషనల్ స్కూల్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. నేటి తరం పిల్లలను పోటీ ప్రపంచానికి అనుగుణంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలియజేశారు. విద్యార్థుల తల్లిదండ్రుల అభిలాషకు అనుగుణంగా ముందుకు సాగాలని సూచించారు. నేటి బాలలే రేపటి పౌరులు కనుక వారిని ఉన్నతంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ ముస్తాక్ అలీ ఖాన్, ఫౌండర్ అజ్మతుల్లా ఖాన్, డైరెక్టర్ అప్సనా షేక్, చీఫ్ అడ్వైజర్ మహమ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## దురుషేడ్ గ్రామంలో తాగు నీటి బోరు ఏర్పాటు.

**సూర్య,కరీంనగర్ రూరల్**



మండలంలోని దురుషేడ్ గ్రామంలో నీళ్ల ట్యాంకు వద్ద తాగునీటి బోరును సోమవారం అధికారులు ఏర్పాటు చేశారు, గ్రామంలో నూతనంగా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టగా మంచినీటి బావి నీళ్లు పట్టడానికి వీలుకాక కాకుండా పనిచేయక ప్రజలు తాగునీటి ఇబ్బందులు పడుతుండగా సమస్యను తెలుసుకున్న అధికారులు నూతన బోరు మోటారును ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ జగన్మోహన్ రెడ్డి. స్పెషల్ ఆఫీసర్ . రామకృష్ణ, ఎంపీటీసీ రాజలక్ష్మి .మాజీ ఉపసర్పంచ్ సుకిషాల సంపత్ రావు .గాజుల అంజయ్య పచాయితి కార్యదర్శి సంజీవ్ రెడ్డి . సంతోష్ పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలి

### - ఎస్ఐ వంశీ కృష్ణ

**సూర్య, వీణవంక**

సైబర్ నేరాల పట్ల ప్రజలు, యువకులు జాగ్రత్తగా వ్యవహరించాలని ఎస్ఐ వంశీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వీణవంక మండలం ఘన్ముకుల గ్రామానికి చెందిన వడ్లూరి రాజు తండ్రి చొక్కయ్య జనవరి 6వ తేదీన అమిటల్ మార్కెటింగ్ లో జాబ్ ఆఫర్ ఉన్నదని, ముందుగా మీరు కొంత డబ్బు పెట్టుబడిగా పెట్టాలని తన మొబైల్ ఫోన్ కు ఒక అపరిచిత వ్యక్తి నుండి మెసేజ్ రాగా మీరు క్రిప్టో కరెన్సీ మీద మీరు డబ్బులు ఇన్వెస్ట్ మెంట్ చేస్తే లాభాలు వస్తాయని, తప్పుడు సంకేతాలు ఇచ్చి రూపాయలు 1,07,000 మోసపూరితంగా కాజేశాడని, తర్వాత ఎలాంటి జవాబు లేకపోవడంతో సోమవారం బాధితుడు పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయగా గుర్తుతెలియని వ్యక్తి పైన కేసు నమోదు చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఎస్ఐ తెలిపారు. కావున మొబైల్ ఫోన్ లలో వచ్చే అనవసరమైన లింక్ లను ఓపెన్ చేయవద్దని, సైబర్ మోసగాళ్ల ఉచ్చు లో పడి ఆర్థికంగా మోసపోవద్దని, మీకు సంబంధం లేని ఫోన్ లో ఎలాంటి లింకులు ఓపెన్ చేయవద్దని ఎస్ఐ తెలిపారు.

## డ్రోన్ యంత్రంతో పురుగు మందు పిచికారి చేస్తే సమయం, ఖర్చు ఆదా...

### - ఏడిఏ సునీత

**సూర్య, జమ్మికుంట రూరల్**



రైతులు వారి పొలాల మీద డ్రోన్ యంత్రంతో పురుగుమందులు పిచికాలు చేస్తే సమయంతో పాటు ఖర్చు ఆదా అవుతుందని ఏడిఏ సునీత అన్నారు. మండలంలోని మడిపల్లి గ్రామ రైతు వేదిక నందు ఏర్పాటు చేసిన రైతుల సమక్షంలో డ్రోన్ యంత్రాన్ని ఏడిఏ సునీత ప్రారంభించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏడిఏ సునీత హాజరయ్యారు. జమ్మికుంట మండల వ్యవసాయ అధికారి గోవర్ధన్ రెడ్డి మండల వ్యవసాయ విస్తరణ అధికారి రాంప్రసాద్ ఆధ్వర్యంలో ఇఫ్కో సంస్థ కరీంనగర్ జిల్లాలో మొట్టమొదటిసారిగా రైతుల సౌకర్యార్థం డ్రోన్ యంత్రాన్ని తీసుకువచ్చారు. దీన్ని జమ్మికుంట నందు ఆగ్రో రైతు సేవ కేంద్రం వారి తరపున రైతులకు సేవలు ప్రారంభించారు. ఈ సమావేశంలో ఏడిఏ సునీత, ఏవో గోవర్ధన్ రెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ డ్రోన్ యంత్రంతో పురుగుమందులు ఒకేసారి రైతులు పొలం మీద పిచికారి చేసినట్లయితే రైతుకు సమయం, ఖర్చు ఆదా అవుతాయని పురుగుమందుల వల్ల వచ్చే సైడ్ ఎఫెక్ట్స్ నివారించవచ్చునని అన్నారు. నానో ఎరువులు ద్వారా రైతులకు భూసారానికి పరిరక్షించడం జరుగుతుందని, అలాగే పంటల యొక్క నాణ్యత, దిగుబడి వృద్ధి చెందుతాయని, భారత ప్రభుత్వం వారు ఈ విషయాన్ని ధ్రువీకరించినట్టు రైతులకు తెలియజేశారు. మండల రైతులకు ఉపయోగపడేలా నానో యూరియా, నానో డిఏపి మరింత రైతు సోదరులకు చేరువ చేసేందుకు జమ్మికుంట ఆగ్రో రైతు సేవ కేంద్రంలో ఈ డ్రోన్ యొక్క సదుపాయాన్ని అందుబాటులోకి తేవడం జరిగిందని, ఈ యొక్క అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగ%శీ% చేసుకోవాలని ఇఫ్కో జిల్లా మేనేజర్ బాలాజీ సూచించారు. ఈ సమావేశ%శీ%లో గ్రామ తాజా, మాజీ సర్పంచ్ మూగల పరుశరాములు, మాజీ ఎంపీపీ నేరెళ్ల రాజ మల్లు గౌడ్, సీడ్ ఆర్గనైజర్ ఏ. మల్లాగౌడ్, మండలంలోనీ వివిధ గ్రామాల ఆదర్శ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**సూర్య జగిత్యాల**

మహిళా సంక్షేమం ప్రభుత్వల బాధ్యత అని, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమం కు కట్టుబడి ఉందని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక దేవిశ్రీ గార్డెన్ లో మెప్మా పరిధిలో పనిచేస్తున్న రిసోర్స్ పర్సన్ ల సమస్యల పరిష్కారంపై సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంకు జీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ ల సంఘం పక్షాన తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జీవన్ రెడ్డి కి ఆర్ పీ లు వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళ సాధికారత, బలోపేతం తోనే కుటుంబం, సమాజం బాగుపడుతుందన్నారు. 2004లో స్వర్గీయ మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి మహిళా సంఘాల సభ్యులకు అండగా నిలిచేందుకు పావలా వడ్డీ పథకాన్ని ప్రారంభించి అమలు చేశారన్నారు. 2009-14 మధ్య కాలంలో పావలా వడ్డీ స్థానంలో ఉచిత వడ్డీ కార్యక్రమం అమలు అయ్యిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో వడ్డీ రాయితీ అమలు చేయకపోగా, అమలు ప్రయత్నం సైతం పెండింగ్ లో ఉండడం దురదృష్టకరం అన్నారు. గత ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే మరిన్ని పథకాలను ప్రజలకు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.



ఆర్. పీ లకు గత ఏడు నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలను విడుదలయ్యేలా చూడడం తో పాటు, ఏప్రిల్ తర్వాత రిసోర్స్ పర్సన్ లకు రూ.10 వేల గౌరవ వేతనం అందేలా చూస్తమని, ఇదే తరహాలో గ్రామ స్థాయిలో పనిచేసే వి వో ఏ లకు సైతం పదివేల వేతనం అందేలా తన వంతు కృషి చేస్తానన్నారు. 2014 కు పూర్వం పీఎఫ్ కలిగిన వారికే బీడీ పెన్షన్ వచ్చిందని, తర్వాత క్రమంలో ప్రకటనలు తప్ప 2018తరవాత కొత్తగా ఒక్క బీడీ పెన్షన్ మంజూరు కాలేదన్నారు. కానీ మన ప్రభుత్వం లో వచ్చే బడ్జెట్ నుండి బీడీ పీఎఫ్ కలిగిన బీడీ కార్మికులు అందరికి పెన్షన్ అందేలా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. అలాగే లబ్ది అందని గృహిణి కి సైతం లబ్ది చేకూర్చాలనే సంకల్పంతో రు.2500/- అందించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. యూపీఏ ప్రభుత్వం హయాంలో సిలిండర్ ధర రూ.400/- లకు ఇస్తే, ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అదే సిలిండర్ ధరను రూ.1200/- లకు పెంచిందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీ ల్లో భాగంగా మార్చి నుండి రూ.500/- లకే సిలిండర్ అందించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. అట్లాగే 200 యూనిట్ల లోబడి విద్యుత్ రాయితీ కింద ఉచిత విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రభుత్వం ఆలోచన విధానమే మహిళా సంక్షేమమని, అందుకే మహిళా సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ప్రభుత్వం, మహిళా సంఘలా ద్వారా మహిళలలో కానికి వారధిగా ఉన్న రిసోర్స్ పర్సన్ లు, గ్రామ స్థాయిలో %ఖూూ% ల పాత్ర కీలకం అని, వారి సేవలకు అండగా నిలిచేందుకు సీఎం రేవంత్ రెడ్డి సహాకారంతో సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పెండింగ్ వేతనాలు విడుదల చేయించడం తో పాటు ఏప్రిల్ తర్వాత జీవో ప్రకారం వచ్చే 6000 సంఘాల ద్వారా వచ్చే 2000లను కలుపుకొని ప్రభుత్వం మరో రెండు వేలు కలిపి మొత్తంగా రూ.10 వేల గౌరవవేతనం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. వీటితో పాటు సమస్యల పరిష్కారం, అవసరమైన సహకారం అందిస్తామన్నారు. జగిత్యాల పట్టణంలో ఉన్న మెప్మా బిల్డింగ్ ను తిరిగి మెప్మా కే అప్పగించేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశం లో %ఞా% ల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగ భూషణం, జిల్లా మహిళా. కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పిప్పరి అనిత తో పాటు జిల్లాలోని ఆయా మున్సిపాలిటీలలో పనిచేస్తున్న రిసోర్స్ పర్సన్ లు పాల్గొన్నారు.

## ఫైరింగ్ లో నైపుణ్యతతో శాంతి భద్రతల పరిరక్షణ

**- జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**

**- జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఫైరింగ్ ప్రాక్టీస్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**





పోలీస్ అధికారులు సిబ్బంది తమ విధులలో భాగమైన ఫైరింగ్ ప్రాక్టీస్ ద్వారా నైపుణ్యత పెంపొందించుకొని దానిని శాంతిభద్రతల అమలులో ఉపయోగిం చాలని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. జిల్లాలో పని చేస్తున్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఏర్పాటు చేసిన ఫైరింగ్ ప్రాక్టీస్ చేయించడం జరిగింది. శిక్షణలో భాగంగా జిల్లాలో పని చేస్తున్న సిబ్బందికి ఇచ్చే ఫైరింగ్ శిక్షణ ను ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ సందర్శించి సిబ్బందికి ఫైరింగ్ శిక్షణ ను పర్యవేక్షించారు. అనంతరం ఎస్పీ ఫైరింగ్ ప్రాక్టీస్ చేయడం జరిగింది. ఎస్పీ మాట్లాడుతూ... ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ కూడా అధునాతన టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవడం తో పాటుగా అన్ని రకాల ఆయుధ పరిజ్ఞానం కూడా కలిగి ఉండాలని, సిబ్బంది వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరిచేందుకు శిక్షణలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ శిక్షణలో నేర్పించిన మెలకువులను శ్రద్ధతో అభ్యసించి సమయానుకూలంగా శాంతిభద్రతలు పరిరక్షణకు ఉపయోగించాలని అన్నారు. ఫైరింగ్ లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులను సిబ్బందిని ఎస్పీ అభినదించారు. ఈ శిక్షణలో అడిషనల్ ఎస్పీలు ప్రభాకరరావు , భీమ్ రావు, డీఎస్పీలు వెంకట స్వామి, రవీంద్ర రెడ్డి, రవింద్ర కుమర్, రంగ రెడ్డి, %ాదీ, జజూ% ఇన్స్పెక్టర్ లు నాగేశ్వర్ రావు, వేంకటేశ్వర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్స్ లు జానిమియా, వేణు, సి.ఐ లు రిజర్వ్ ఎస్సై లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

**- కలెక్టర్ అనురాగ్ జయంతి - ఐడీఓసీలోని ఆడిటోరియంలో**

**- ప్రజావాణి కార్యక్రమం**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ప్రజావాణి అర్జీలు సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. సిరిసిల్ల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చే సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. రెవెన్యూ శాఖకు సంబంధించి 22, డీపీఓకు 4, సిరిసిల్ల మున్సిపల్, హౌసింగ్, ఉపాధి కల్పన కార్యాలయాలకు 2 చొప్పున, ఇల్లంతకుంట, ఎల్లారెడ్డిపేట, వేములవాడ రూరల్ ఎంపీడీవో కార్యాలయాలకు, ఎక్సైజ్ శాఖకు ఒకటి చొప్పున అర్జీలు వచ్చాయి. మొత్తం 36 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, జెడ్పీ సీఈఓ గౌతం రెడ్డి, వేములవాడ ఆర్డీఓ మధుసూదన్, ఎస్డీసీ గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్లలో కాంగ్రెస్, బీజేపీ కలిసి నిజాలు దాచి..అబద్ధాలు ప్రచారం చేశారు

**- కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్**

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

ఐదేళ్లలో కాంగ్రెస్, బీజేపీ కలిసి నిజాలు దాచి..అబద్దాలు ప్రచారం చేశారని కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.మానకొండూర్ నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం తిమ్మాపూర్ మండలంలోని అల్గునూరు లోని లక్ష్మీ నరసింహ గార్డెన్ లో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో జరుగగా జడ్పీ చైర్మన్ కనుమల్ల విజయ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణ రావుతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి 7వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని, గత ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్ ఇచ్చి, పరీక్షలు నిర్వహిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని చెప్పడం విడ్డూరంగా ఉందని,వీటితో పాటు గతంలో 40వేల ఉద్యోగాలకు పరీక్షలు నిర్వహించడం జరిగిందని, కోర్టుల్లో కేసుల ద్వారా నియామకాలు జరుగలేదన్నారు. మరో 32వేల ఖాళీలను కూడా గుర్తించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ సర్కారుకు దమ్ముంటే ఫిబ్రవరి నెలాఖరు వరకు ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీల వివరాలను గుర్తించి 2లక్షల ఉద్యోగ ఖాళీలకు సంబంధించిన నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు .తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి లో అగ్రగామిగా నిలిచిందని, తాము పదేళ్ళలో చేసిన అభివృద్ధి చెప్పుకోలేదని...కానీ కాంగ్రెస్, బీజేపీ లు ప్రజలకు



అబద్దాలు చెప్పి మోసం చేశారని అన్నారు.కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిదీలో గత ఐదేళ్ల కాలంలో ఎంపీ బండి సంజయ్ నయాపైసా అభివృద్ధి చేయలేదని అన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని...బీఆర్ఎస్ కార్యకర్తలు అందరూ పట్టుదలతో పని చేయాలన్నారు.

## ఈవియం యంత్రాల మొదటి స్థాయి తనిఖీ పారదర్శకంగా నిర్వహణ

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జాతీయ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఫిబ్రవరి 5 నుండి 9 వరకు ఈవీఎం యంత్రాల మొదటి స్థాయి తనిఖీ ( ఎఫ్ ఎల్ సి) ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిం చడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సోమవారం జిల్లాలోని ఈవియం గోడౌన్ లో ఈవిఎం మెషిన్ల లెవెల్ చెకింగ్ ప్రక్రియను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలిం చారు. కలెక్టర్ మాట్లాడుతూ, లోకసభ 2024 సాదారణ ఎన్నికల కొరకు భారత ఎన్నికల సంఘం, న్యూడిల్లి సూచనలు మేరకు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి, హైదరా బాద్ గారు జారీ చేసిన ఆదేశాల మేరకు ఫిబ్రవరి 5 నుంచి 9 వరకు ఈసీఐఎల్ ఇంజనీర్ల బృందం ఆధ్వర్యంలో జిల్లాలోని 2172 బియులు, 1781 సియూలు, 2124 వివి పాట్‌లకు జిల్లాకు చెందిన వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో మొదటి స్థాయి తనిఖీ నిర్వహించడం జరుగుతుందని పే ర్కొన్నారు. ఈ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహి ంచడం జరుగుతుందని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీ కిరణ్, ఇంచార్జీ



డిఆర్ఓ పవన్ కుమార్, తహసీల్దార్ రమేష్, సూపరింటెం డెంట్ చరణ్, బిఎస్పి పార్టీ ప్రతినిధి గాలి అనీల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మదుపు మోహన్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిది సత్తినేని శ్రీనివాస్, బిజేపి పార్టీ ప్రతినిదితిరుమల్ రెడ్డి, ఎం ఐ ఎం అమీన్, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి కళ్యాడపు ఆగయ్య పాల్గొన్నారు.

## జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**



ఇక్కడి అంతర్గాం మండలం గోదావరి ఒడ్డున జరగ బోయే గోలివాడ సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను సోమవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పరిశీలించారు. ఈ జాతరకు పెద్ద పల్లి, మంచిర్యాల జిల్లాల నుంచి మూడు లక్షల పైగా భక్తులు వనదేవతలను దర్శించుకునేందుకు రావ డం జరుగు తుందని, భక్తులకు పూర్తి సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గుర్తు చేశారు. ఈ సంద ర్భంగా జాతర జరిగే ప్రాంగణంలో చేపడుతున్న నేల చదును పనులను ఎమ్మెల్యే ప్రారంభిం చారు. అమ్మ వార్ల గద్దెల సమీపంలో ఎన్టీపిసి చేపడుతున్న పనులను పరిశీలించిన ఆయన ప్రహరీ గోడ నిర్మించవద్దు అంటూ చెప్పినప్పటికీ ఎందుకు నిర్మిస్తున్నారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వనదేవతలను దర్శించుకు నేందుకు వచ్చే వృద్ధులు, గర్భిణీ స్త్రీల కోసం ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేయాలని, జాతర ఏర్పాట్లకు సంబంధించి సంబంధిత అధికారులు ఎన్టీపిసి సంస్థ సహకారాన్ని తీసుకోవాలని సూచిం చారు. ఎమ్మెల్యే వెంట పలువురు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు. అనంతరం ఇక్కడి ఎన్టీపీసీ మిలీనియం హాల్ లో గోదావరిఖని, గోలివాడ సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్ల పై ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ నాగేశ్వర్ తోపాటు, ఎన్టీపీసీ, సింగరేణి, ఆర్ఎఫ్ సిఎల్ అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై యువత అప్రమత్తంగా ఉండాలి

## - కాల్వ శ్రీరాంపూర్ ఎస్ ఐ,టి శ్రీనివాస్

సూర్య కాల్వ శ్రీరాంపూర్

సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని తన బంధువులను, స్నేహితులను సైతం అప్రమత్తం చేయాలని కాల్వ శ్రీరాంపూర్ ఎస్ ఐ టి శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు రామగుండం పోలీస్ కమీషనర్ అదేశాల మేరకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల జాగ్రత్త వహించాలని వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఎకౌంటు వివరాలు, ఓటీపీలు ఎవరికి చెప్పకూడదని సూచించారు. ఎలాంటి లోన్ యాప్ లను వాడకూడదని, అమ్మాయిలు వారి యొక్క ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్



చేయకూడదని వాటితో మార్ఫింగు న్యూడ్ వీడియో మరియు ఫోటోలకు బాధితులు అవుతారన్నారు. అందుకు అమ్మాయిలు జాగ్రత్తలు వహించాలని తెలిపారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణ, బాల్య వివాహాలు, మూఢ నమ్మకాలు, హత్యలు, ఆత్మ హత్యలు, లైంగిక వేదింపులు, సమాజాన్ని పట్టి పీడిస్తున్న దురాచారాల పై మరియు వివిధ చట్టాలపై యువత అవగాహన కలిగి ఉండాలన్నారు. వాహనాలపై ప్రయాణించేటప్పుడు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, గ్రామాల్లో గుర్తు తెలియని వ్యక్తులు సంచరించినట్లయితే స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలన్నారు. యువత చదువుపై దృష్టి పెట్టి ఉన్నత స్థాయిలో నిలవడానికి కృషి చేయాలన్నారు. తల్లిదండ్రుల బాగోగులు చూసుకొని వారిపై, మహిళలను వేధించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల శాంతి భద్రతలపై నిరంతరం శ్రమించే పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సంపత్, కానిస్టేబుల్ అశోక్, ప్రిన్సిపాల్ విశ్వప్రసాద్, లెక్చరర్స్ బాలరాజు, రమేష్, స్వప్న, రాము, అజ్గర్ హుస్సేన్ విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన కొమ్మిడి రాకేష్ రెడ్డి

సూర్య, వీణవంక



వీణవంక మండల కేంద్రానికి చెందిన గెల్లు అశోక్ యాదవ్ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం అతిథి డెవలపర్స్ అధినేత, కాంగ్రెస్ నాయకులు కొమ్మిడి రాకేష్ రెడ్డి 5000 రూపాయలు పంపగా రాకేష్ రెడ్డి యువ సైన్యం వ్యవస్థాపకులు పోతరవేన సతీష్, మద్దుల ప్రశాంత్ లు వీణవంక గ్రామానికి చెందిన మిత్ర బృందంతో కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించి, మృతుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పోతరవేన సతీష్, మద్దుల ప్రశాంత్ పటేల్, మర్రి రాజు, నయీమ్ పాషా, దాసరపు చంద్రయ్య, దాసరపు రాకేష్, తరుణ్, అజయ్, వంశీ అరవింద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత

సూర్య, వీణవంక



వీణవంక మండలం కోర్కల్ గ్రామంలో అశోక్ (25) ఎలాంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్ ఇసుకను లోడ్ తో తీసుకెళ్తుండగా పట్టుకున్నట్లు ఎస్ఐ వంశీ కృష్ణ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం అశోక్ ఇసుక తరలిస్తుండగా ఇసుక రవాణా చేయుటకు ఏమైనా అనుమతి పత్రాలు ఉన్నాయా...? అని ప్రశ్నించగా ఏమి లేవని, దొంగతనంగా కోర్కల్ మానేరు వాగు లో నుండి తీసుకొని పోయి అమ్ముకుంటున్నానని తెలిపాడు. కాగా అశోక్ ను పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ వంశీ కృష్ణ తెలిపారు. మండల పరిధిలో గల గ్రామాలకు చెందిన ట్రాక్టర్ యజమానులు, వేరే మండలాల వారు ఎవరైనా వీణవంక మండలంలో అక్రమ ఇసుక రవాణా చేసిన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడునని ఎస్ఐ తెలిపారు.

# జాతీయ కబడ్డీ పురస్కారానికి ఎంపికైన అవార్డు గ్రహీత సుద్దాల స్వరూప మహేష్

సూర్య, గొల్లపల్లి



యువ చైతన్య వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ తెలంగాణ స్వామి వివేకానంద నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాల 2024 సందర్భంగా గొల్లపల్లి మండలం శంకర్రావుపేట గ్రామానికి చెందిన సుద్దాల స్వరూప-మహేష్ ఈ అవార్డుకి ఎంపిక కావడం గ్రామ ప్రజలు, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మునుముందు ఇలాంటి అవార్డులు మరెన్నో అందుకోవాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. తెలుగు వెలుగు స్ఫూర్తి యువ క్రీడ రత్న జాతీయ గౌరవ పురస్కారంతో ఈ నెల ఫిబ్రవరి 4న జాతీయ కబడ్డీ క్రీడారంగంలో ఉత్తమ క్రీడాకారిణిగా ఆమె సేవలను గుర్తించి ఈ అవార్డు అందజేయడం జరిగింది. ఈ అవార్డు వేదిక టీఎన్జీవో భవన్ హనుమకొండలో సుద్దాల స్వరూప-మహేష్ కు అందజేయడం జరిగింది.

# వాసవి గార్డెన్ నూతన అధ్యక్షులు కిరణ్ కి సన్మానం

సూర్య, మెట్ పల్లి టౌన్



పట్టణంలోని సాయి వాసవి వాడకట్టు సంఘం ఆధ్వర్యంలో వాసవి గార్డెన్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కోట కిరణ్ కుమార్ ని సోమవారం సంఘ సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా కోట కిరణ్ కుమార్ మాట్లాడుతూ సంఘ సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు. అలాగే ఆర్థిక ఇబ్బందులతో చదువుకోవడానికి ఇబ్బందిగా ఉన్న పేద విద్యార్థులు తనని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి రేగళ్ల సోమేష్, ఎలగందుల చో, పోతునూరు శంకర్,గాదరమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# అన్ని దానాలలో విద్యాదానం గొప్పది

## - ఎమ్మెల్యే సంజయ్

సూర్య, కోరుట్ల టౌన్:



అన్ని దానాలలో కెల్లా విద్యాదానం గొప్పదని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అన్నారు. ఏఖీన్ పూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిక్షనరీలు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరుట్లకు చెందిన సాఫ్ట్ వెర్ మార్గం దిలీప్ కుమార్ పాఠశాలలోని మొత్తం 110 మంది విద్యార్థులకు డిక్షనరీలు పంపిణీ సేవ గుణాన్ని చాటుకున్నారని, ఆటోమేటిక్ బెల్ రింగింగ్ సిస్టమ్ ను ఇవ్వగా వాటిని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజేష్, అన్నం అనిల్, మోహన్ రెడ్డి, బద్ది మురళి, గ్రామ పెద్దలు, ప్రధానోపాధ్యాయులు మార్గం రాజేంద్ర ప్రసాద్, ఉపాధ్యాయులు శంకరయ్య, ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితి చెత్తబండి రిక్షాలు మాయం పై కలెక్టర్ కు పిర్యాదు

సూర్య, బోయినపల్లి



బోయినిపల్లి మండలం బూర్గుపల్లి గ్రామంలోని గ్రామ పంచాయితి లోని స్వచ్ఛ సర్వేక్ష కింద చెత్తబండి రిక్షాలు మాయం పై ప్రజావాణి లో సోమవారం కలెక్టర్ కు పిర్యాదు చేసిన రామంచ బాబు. సర్పంచ్, గ్రామ కార్యదర్శి ఇద్దరు కుమ్మకై మాయం చేసినట్లు . బోరు పైపులు కూడా ఎవరికి తెలియకుండా కనీసం గ్రామ పంచాయితి వార్డు సభ్యులకు కూడా తెలుపకుండా ఏలాంటి మీటింగ్ పెట్టకుండా చెత్తబండి, బోర్ల పైపులు అమ్ముకోవడం జరిగింది. విచారణ జరిపి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోగలరని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ కోటి నవదుర్గ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

సూర్య -కోరుట్ల

లయన్స్ క్లబ్ కోరుట్ల కోటి నవదుర్గ ఆధ్వర్యంలో ఈనెల 7 నుండి 12 వరకు పట్టణంలోని టీచర్స్ క్లబ్ లో అక్యుప్రెషర్, మ్యాగ్నె టిక్ చికిత్స శిబిరాన్ని నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్షురాలు వి రమ్య, కార్యదర్శి లత, రాధికలు తెలిపారు. ఏ వయసు వారైనా పాల్గొనవచ్చునని ,వైద్య శిబిరానికి వచ్చే వారు 100 రూపాయల రుసుము చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు .ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 .30గంటల వరకు సాయంత్రం మూడున్నర గంటల నుండి రాత్రి 8:30 గంటల వరకు సుమారు 100కు పైగా సమస్యలపై చికిత్స నిర్వహిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణంతోపాటు పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# జగిత్యాల వాసికి మూడు ప్రపంచ రికార్డులు

సూర్య, జగిత్యాల



జగిత్యాల జిల్లాకు చెందిన ప్రముఖ సూక్ష్మ కళాకారుడు గుర్రం దయాకర్ అయోధ్య రామ మందిర ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా 16200 బియ్యం గింజలతో అయోధ్య రామ మందిర నమూనాను నిర్మించగా ఈ మందిరం కు మూడు ప్రపంచ రికార్డులో నమోదు కాబోతున్నాయి. ఈ నెల 7 న సోమాజిగూడ ప్రెస్ క్లబ్ జరిగే కార్యక్రమంలో భారత్ వరల్డ్ రికార్డ్స్, టాలెంట్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, యూనివర్సల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, సంబంధించిన ప్రతినిధుల సమక్షంలో రికార్డు కు సంబంధించిన సర్టిఫికెట్లు అందజేయనున్నారు.

# రాష్ట్ర ఆర్థోపెడిక్ సమావేశంలో పాల్గొన్న కోరుట్ల ఎమ్మెల్యే

సూర్య, మెట్ పల్లి టౌన్

కరీంనగర్ పట్టణంలోని వి కన్వెన్షన్ హాల్ లో శనివారం జరిగిన తెలంగాణ ఆర్థోపెడిక్ సర్జన్ అసోసియేషన్(%బూూ%) వారి తొమ్మిదవ సమావేశ కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ లు డా.ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ని ఘనంగా సన్మానించారు. అనంతరం సంజయ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కు ముందు డాక్టర్ గా ప్రజలకు సేవలు ఎన్నో సేవలు అందించాను అని అన్నారు.కానీ ఇప్పుడు డాక్టర్ ,ఎమ్మెల్యే గా రెండు విధాలుగా ప్రజలకు సేవ చేయడం చాలా అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్త ఆర్థోపెడిక్ సర్జన్లు పాల్గొన్నారు

# ఆర్యవైశ్య కార్యవర్గానికి సన్మానం

సూర్య, మెట్ పల్లి



పట్టణంలోని చైతన్య నగర్ నెంబర్ వన్ ఆర్యవైశ్య వాడకట్టు సంఘం ఆధ్వర్యంలో సోమవారం పట్టణ ఆర్యవైశ్య సంఘం మరియు అనుబంధ సంఘాల కార్యవర్గాన్ని సన్మానించిన చైతన్య నగర్ నెంబర్ వన్ వాడకట్టు సంఘం అధ్యక్షులు పుల్లూరి నవీన్. అనంతరం సభ్యుల అందరికీ జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎల్మ రవి కుమార్, కోశాధికారి నరేందుల రవి కుమార్ లు పాల్గొన్నారు.

# ఆటో స్టోర్లో షాట్ సర్క్యూట్

సూర్య, మెట్ పల్లి టౌన్



పట్టణంలోని డిపో వద్ద గల అన్నపూర్ణ ఆటో ఆయిల్ స్టోర్ లో సోమవారం షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం జరిగింది. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు అనంతరం షాప్ ఓనర్ ని ఎంత నష్టం వచ్చిందో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్ బాధపడవద్దని ఓదార్చి, ప్రభుత్వం తరఫున సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు మరియు బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# అంబేద్కర్ నూతన కార్యవర్గం ఎన్నిక

సూర్య, మెట్ పల్లి టౌన్



మండలంలోని వేంపేట్ గ్రామంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం గ్రామ శాఖ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన గన్యారపు శ్రీనివాస్ ని ఏఐవైఎస్ మండల అధ్యక్షులు గోరుమంతుల ప్రవీణ్ కుమార్ సోమవారం శాలువాతో సన్మానించారు. అనంతరం ప్రవీణ్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానంతో ముందుకెళ్లాలని సూచించారు. అలాగే అన్ని కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వేంపేట్ ఏఐవైఎస్ గౌరవాధ్యక్షులు మగ్గిడి ప్రసాద్, మ్యాదరి అనిల్ కుమార్, బింగి శ్రీనివాస్, గోరువంతుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరుకాపు సంఘ మండల అధ్యక్షుడికి సన్మానం.

సూర్య,ఇల్లంతకుంట.



ఇల్లంతకుంట మండల మున్నూరుకాపు మండల సంఘం నూతన అధ్యక్షులు యాస తిరుపతి ని పూల బొకేను అంద జేసి శాలువాలు కప్పి ఘనంగా సోమవారం సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కందికట్కూర్ గ్రామ మున్నూరు కాపు సంఘ సభ్యులు కలిసి గ్రామంలో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఈ సందర్భంగా అధ్యక్షుడు తిరుపతి మాట్లా డుతూ మండలంలో మున్నూరు కాపుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, ఎల్లవేళలా అందరికి అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో కంది కట్కూర్ మున్నూరు కాపు సంఘ సభ్యులు,కులస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఇండస్ట్రీ ఆఫ్ ఫోక్స్ మొదటి వార్షికోత్సవం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో తెలంగాణ ఇండస్ట్రీ ఆఫ్ ఫోక్స్ మొదటి వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మాజీ జెడ్పిటిసి గంట వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ జానపద పాటల గొప్పతనాన్ని యూట్యూబ్ ద్వారా ప్రపంచానికి తెలియజేస్తూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న కళాకారుల కళా ప్రతిభను బయటకు తీస్తూ ఎంతోమందికి అవకాశాలను కల్పిస్తూ జీవనోపాధిగా మారిన యూట్యూబ్ ను గౌరవిస్తూ తెలంగాణలోని యూట్యూబ్ జానపద కళాకారులు అందరు కలిసి ఇండస్ట్రీ ఆఫ్ తెలంగాణ ఫోక్ (ఐటిఎఫ్)అనే సంస్థను వేములవాడలో



ప్రారంభించడం జరిగిందని అన్నారు. త్వరలోనే సభ్యత కార్యక్రమాన్ని మొదలుపెట్టి జిల్లా వారిగా కమిటీలు వేసి మరింత మందికి చేరువయ్యేలా చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో యూట్యూబ్ ద్వారా తమ యొక్క ప్రతిభను ప్రపంచానికి చాటి చెప్పే అవకాశాన్ని గ్రామాల్లో ఉండే కళాకారులు వినియోగించుకోవాలని కోరారు. భవిష్యత్తులో ఐటిఎఫ్ ద్వారా నిర్వహించే కార్యక్రమాలకు మా యొక్క సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఐటిఎఫ్ పెద్దపల్లి శాఖ సభ్యులు మేకల మారుతి యాదవ్ అధ్వర్యంలో నిర్వహించగా లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మోల్కురి శ్రీనివాస్, కల్వచర్ల మాజీ సర్పంచ్ గంట పద్మ, లైన్స్ క్లబ్ డైరెక్టర్ ఫోక్ యాక్టర్ డాక్టర్ శరణ్య, సీనియర్ కళాకారులు రచయిత రాజేశం , యూట్యూబ్ యాక్టర్స్ గొల్లపల్లి అభిలాష్, రాము, మద్ది రాజ్ కుమార్ , అనవేన కుమార్,మామిడి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## మహాదేవ స్వామి ఆలయ అధ్యక్షులుగా పిట్టల నరేష్

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల పట్టణం లో గల అతి పురాతన ప్రసిద్ధిగాంచిన మహాదేవ స్వామి ఆలయ కమిటీ కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల శాసన సభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ హాజరయ్యారు. కమిటీలో అధ్యక్షులుగా పిట్టల నరేష్, ఉపాధ్యక్షులుగా పాలెపు పెద్దరాజం ,పిట్టల లింగం, బోయిని రవీందర్, ప్రధాన కార్యదర్శి గెల్లె శ్రీనివాస్ లతో కమిటీ సభ్యులు ఎమ్మెల్యే సంజయ్ సమక్షం లో ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయాల అభివృద్ధి తనవంతు కృషి చేస్తానని ధర్మాన్ని రక్షించుటకు సనాతన మార్గం లో లోక కళ్యాణం కోసం పూజలు హెూమాలు చేయాలని ఆయన అన్నారు. దేవాలయ సలహాదారులుగా డాక్టర్ వేముల ప్రభాకర్,మంచాల జగన్,బండి మహాదేవ్,రాచమడుగు శ్రీనివాస్ రావు,ఆకుల మల్లికార్జున్ ,జంబర్తి రమేష్ నియమించారు .ఈ కార్యక్రమంలో బిఆరెస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, గడ్డం మధు, భూమరెడ్డి, బెజ్జరపు రాజు , యాటమ్ అరుణ్ ,గట్లనరేశ్ భక్తులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ సదస్సు కరపత్ర ఆవిష్కరణ

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఉపాధి హామీ పథకాన్ని ధ్వంసం చేస్తున్న బిజెపి కేంద్ర ప్రభుత్వ కుట్రలను తిప్పికొడుతూ ఈనెల 18న సిరిసిల్లలో తలపెట్టిన జిల్లాస్థాయి సదస్సులు విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు పిలుపునిచ్చారు.సిరిసిల్ల కార్మిక భవనంలో ఈనెల 18న సిరిసిల్ల లహరి బాంకెట్ హాల్లో జరిగే ఉపాధి హామీ జిల్లా స్థాయి సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గుంటి వేణు మాట్లాడుతూ వామపక్షాలు పార్లమెంటులో పోరాడి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని సాధించుకున్నామ ని దీని మూలంగా గ్రామాలలో వలసలు నివారించి చేతినిండా పని కల్పించి ఉపాధి చూపించడానికి ఏర్పడ్డ ఈ ఉపాధి హామీ పథకాన్ని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఆదాని,అంబానీలకు ఊడిగం చేస్తూ ఉపాధి హామీ పథక చట్టాన్ని తుంగలో తొక్కుతుందని అందుకే ఉపాధి హామీ కార్మికులంతా సంఘటితంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు.ఈ నెల 18న సిరిసిల్లలో జరిగే జిల్లా స్థాయి సదస్సుకు భారీ సంఖ్యలో హాజరుకావాలని గుంటి వేణు పిలుపునిచ్చారు.ఈ కరపత్రం ఆవిష్కరణలో సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సోమ నాగరాజు, సిపిఐ కార్యవర్గ సభ్యులు పంతం రవి, సిపిఐ జిల్లా నాయకులు మీసం లక్ష్మణ్,అజ్జవేను ,నల్ల చంద్రమౌళి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గజ్జల ప్రభాకర్,రాజేందర్,బాలనగర్ ,శంకర్,ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదాత బావు ఎల్లయ్య సంస్మరణ సభ.

**సూర్య ఓదెల**



ఓదెల మండలం కొలనూర్ గ్రామానికి చెందిన బావు ఎల్లయ్య ప్రమాదంలో ప్రాణాలు కోల్పోగా వా రి నేత్రాలను సదాశయ ఫౌండేషన్ ద్వారా సేకరించి ఇద్దరు అందులకు చూపు ప్రసాదించారు. సోమవారం రోజు సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి భీష్మాచారి ఆధ్వర్యంలో బావు ఎల్లయ్య సంస్మరణ సభను నిర్వహించి, నేత్ర దాత కుటుంబ సభ్యులను అభినందించారు.వచ్చిన బంధువులకు, మిత్రులకు అవయవ, శరీర, నేత్రదానాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కారంగుల శ్రీనివాస్, మాజీ ఏఎంసి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, మాజీ సర్పంచ్ తాజ్, ఓదెలు యాదవ్, జంగం కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తు గడువు పొడిగింపు..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

2023-24 సంవత్సరానికి పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ లకు వివిధ జూనియర్, డిగ్రీ, ఇంజనీరింగ్, వృత్తి విద్యా కాలేజీలలో చదువుతున్న మైనార్టీ విద్యార్థులు ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకొనుటకు మార్చ్ 31 వరకు గడువు పొడిగించడం జరిగిందని జిల్లా మైనార్టీస్ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ సోమవారం తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు “https://telanganaepass.cgg.gov.in వెబ్ సైట్ లో ఫ్రెష్, రెన్యువల్ ధరఖాస్తులను ఆన్ లైన్ లో మైనారిటీ విద్యార్థులు నమోదు చేసుకోవాలని, ధరఖాస్తుతోపాటు అవసరమగు డాక్యుమెంట్స్ అప్ లోడ్ చేసి, కళాశాలలో ఇవ్వాలని మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ తెలిపారు.

## త్రీడీ ఆర్టిస్ట్ కృష్ణ కి ప్రతిష్టాత్మక అవార్డు

**-అయోధ్య రామ మందిర నిర్మాణ ముఖ్య సలహాదారు అవార్డ్ గ్రహీతల్లో ఒకరు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ వారు ప్రతి సంవత్సరం, తమతమ వృత్తుల్లో నిస్వార్ధ సేవ, నైపుణ్యాలు కనబరిచిన వారికి ప్రతిష్టాత్మకంగా ఇచ్చే వొకేషనల్ ఎక్స్ లెన్స్ అవార్డ్ ఈ సంవత్సరం కేవలం 9 మందికి మాత్రమే ఈ అవార్డుని ప్రధానం చేసి, ఘనంగా సన్మానించారు. అందులో అయోధ్య రామ మందిర నిర్మాణ ముఖ్య సలహాదారు, ప్రొఫెసర్ పాండురంగారావు, ఎన్ఐటి వరంగల్ రిటైర్డ్ ప్రొఫెసర్, దేశంలో మొట్టమొదటి సంగీత పుస్తక రచయిత ప్రొఫెసర్ తిరుపతయ్య , ప్రధానమంత్రి మోడీ మెచ్చిన మైక్రో ఆర్టిస్ట్ అజయ్ కుమార్ , రిటైర్డ్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఆఫీసర్ రవీందర్ , ఎంజీఎం హాస్పిటల్ సూపరింటెండెంట్, డాక్టర్ చంద్రశేఖర్ లు ఉన్నారు. దేశంలో త్రీడీ ఆర్ట్ పైన తొలిపుస్తకం రచించిన రచయిత, దేశంలో అతి తక్కువ మందిలో ఒకరయిన అంతర్జాతీయ త్రీడీ ఆర్టిస్ట్ ఎస్ ఎస్ ఆర్ కృష్ణ ఈ అవార్డుని స్వీకరించారు. అవార్డు స్వీకరించిన అత్యంత చిన్నవారు కృష్ణ. దేశమంతా త్రీడీని విస్తరించే ప్రయత్నంలో రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ కృష్ణ కి ఎప్పుడు తోడుగా ఉంటుందని క్లబ్ సభ్యులు అన్నారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ సభ్యులకి కృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

## 56 రోజుల ముందే ఓసీపీ -1 బొగ్గు ఉత్పత్తి లో రికార్డ్

**-30 లక్షల టన్నుల లక్ష్యం చేదింపు**

**-ప్రాజెక్ట్ ఆఫీసర్ 'నలజాల' అభినందనలు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ -1 ప్రాజెక్ట్ బొగ్గు ఉత్పత్తి లో సోమవారం రికార్డ్ సృష్టించింది. ఈ మేరకు ఓసీపీ-1 ప్రాజెక్ట్ ఆఫీసర్ నలజాల రాధాకృష్ణ ప్రాజెక్టు కార్యాలయం లో వివరాలు వెల్లడించారు. 2023-24 వ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్-1 నుండి మార్చ్-31వ తేదీ వరకు 30 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలని యాజమాన్యం లక్ష్యం ను నిర్దేశించింది. కాగా 56 రోజుల ముందే 30 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించి రికార్డు సృష్టించారు. ప్రతిరోజు 10 వేల టన్నులకు పైగా బొగ్గు ఉత్పత్తి చేస్తున్నారు. మరో 6 లక్షల టన్నుల బొగ్గు ఎక్కువగా ఉత్పత్తి చేసే అవకాశం ఉంది. ఓవర్ బర్డేన్ (మట్టి) ఈ ఆర్థిక సంవత్సరం కి 60 లక్షల క్యూబిక్ మీటర్లు కేటాయించగా, 52 లక్షల క్యూబిక్ మీటర్లు తీసారు. సీ.హేచ్.పీ, సైలో బంకర్ ద్వారా ఎన్.టీ.పీ.సీ కి, ఇతరత్రా ప్రాంతాలకు, 31.50 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసారు.

### ఉద్యోగులందరి కృషి తోనే రికార్డు:-

**ప్రాజెక్ట్ ఆఫీసర్ నలజాల రాధాకృష్ణ**

ఓసీపీ -1 లో అధికారులు, కార్మికులు, సూపర్వైజర్లు, యూనియన్ నాయకుల కృషితోనే 30 లక్షల టన్నుల బొగ్గు సాధించాం. 56 రోజుల ముందే ఉత్పత్తి తీసాం. సీ.అండ్.ఎండీ ఎన్.బలరాం, డైరెక్టర్ లు ఎన్.వి.కే శ్రీనివాస్ (ఓ.పి), జీ. వెంకటేశ్వర రెడ్డి (పీ. పీ), బి. సత్యనారాయణరావు (ఈ.అండ్.ఎం), ఆర్జీ -3 జనరల్ మేనేజర్ నరేంద్ర. సుధాకర్ రావు, ఇతర ఉన్నతాధికారుల ప్రోత్సాహంతో రికార్డు సాధించాం. ఉద్యోగులందరికీ అభినందనలు. ఇదే స్ఫూర్తితో రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించుకుందాం.

## జిల్లా బీసీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా పొన్నం తిరుపతి

**సూర్య- కోరుట్ల**



జగిత్యాల జిల్లా బీసీ సెల్ కాంగ్రెస్ పార్టీ,అధికార ప్రతినిధి గా పొన్నం తిరుపతి నియమితులయ్యారు. కోరుట్లనియోజకవర్గ ఇఛార్జ్ జువ్వడి నర్సింగ్రావు ఆదేశాల మేరకు, బీసీ సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్ నియామక పత్రాన్ని ఎమ్మెల్సీ జీవనరెడ్డి , చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి , జువ్వడి కృష్ణ రావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చెదలు సత్యనారాయణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఎండి.నయీమ్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొంతం రాజాం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పేరుమాండ్ల సత్యం,కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుగంటి శంకర్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం వేణు, కౌన్సిలర్లు ఆడెపు కమల మధు, ఎంభేరి నాగభూషణం,సంగ లింగము, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి.

**- రేపటినుండి 15 వరకు గ్రామాల్లో కార్యచరణ.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల ఏడు నుంచి 15 వరకు రాష్ట్రంలోని అన్ని గ్రామపంచాయతీలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.తెలంగాణాలోని 12,770 గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక పారి శుద్ధ్య కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత మంత్రి సీతక్క పంచాయతీల ప్రత్యేకాధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, కార్మికులతో పాటు మిషన్ భగీరథ సిబ్బందికి భాగస్వామ్యం కల్పించనున్నారు. పంచాయ తీల ప్రత్యేకాధికారులకు తమ విధులు బాధ్యతలపై పునరుశ్చరణ తరగతులను జిల్లా కలెక్టర్ లు నిర్వహించనున్నారు. శనివారం మంత్రి ప్రత్యేకాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఈ నెల 7 నుంచి జరిగే ప్రత్యేక పారిశుద్ధ్య కార్య క్రమాన్ని శ్రద్ధతో నిర్వహించాలని, ప్రజలను, మహిళా సంఘాలను భాగస్వాములను చేసి గ్రామాల్లో అధికారులు పారిశుద్ధ్య కార్యక్రమాన్ని ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించనున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, రోడ్లు శుభ్రం చేస్తూ, ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేయనున్నారు. ప్లాస్టిక్ నిషే ధంపై గ్రామాల్లో అవగాహన కల్పించన్నున్నారు. గ్రామాల్లో బాగా పనిచేసిన వారిని జిల్లా స్థాయిలో ఎంపికచేసి సన్మానించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిస్తూ చర్యలు తీసుకోవాలని,వేసవి దృష్ట్యా ప్రత్యేక అధికారులు తాగునీటి సరఫరాపై దృష్టి సారించనున్నారు. అందు బాటులో ఉన్న 15వ ఆర్థిక సంఘం నిధులను సమర్ధవం తంగా వినియోగించుకుంటూ గ్రామాల్లో అవసరమైన పనులు చేపట్టాలని మంత్రి ఆదేశంతో అధికారులు పారిశుద్ధ కార్యక్రమం పై దృష్టి సారిస్తున్నారు.

## హన్మకొండ బిజేవైఎం ఇంచార్జ్ గా ప్రవీణ్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం పెద్ద పాపయ్య పల్లి గ్రామానికి చెందిన నరెడ్ల ప్రవీణ్ రెడ్డి ని హన్మకొండ నియోజకవర్గ బీజేవైఎం ఇంచార్జ్ గా నియమించారు. ఏబీవీపీ నాయకుడిగా పనిచేసిన ప్రవీణ్ రెడ్డి బీజేవైఎం నాయకుడిగా హుజురాబాద్ ప్రాంతంలో పార్టీ అభివృద్ధికి కృషి చేయడంతో ఆయనను ఇంచార్జ్గా నియమించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకత్వానికి ప్రవీణ్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# సింగల్ విండో చైర్మన్ పై కలెక్టర్ కు, డి సి ఓ కు ఫిర్యాదు

## - మద్దెల రాజయ్య కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు

**సూర్య ముత్తారం**

ముత్తారం మండల కేంద్రంలో జరిగిన అక్రమాలు సంస్థ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి పైన కలెక్టర్ కు, డిసిఒకు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య ఫిర్యాదు చేశారు. పెద్దపల్లి జిల్లాలోని ముత్తారం మండల ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గత 5 ఏండ్లుగా జరుగుతున్న సుతిలి కొనుగోలు పేరిట జరిగిన కోట్లాది రూపాయల కుంభకోణంపై, కొనుగోలు కేంద్రాలకు గన్నీ బ్యాగుల తరహాలో సుతిలి పంపిణీ, సహకారసంఘంలో జరిగిన అవినీతి పై విచారణ జరపాలని ఫిర్యాదు దారు మద్దెల రాజయ్య కోరారు. ముత్తారం మండలంలో సివిల్ సప్లై, సహకార శాఖ, మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ప్రతి సీజన్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి దాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. ఇట్టి దాన్యం కొనుగోలు కేంద్రాలకు అవసరమైన గన్నీ సంచులను ప్రభుత్వం ఆధ్వర్యంలోని సివిల్ సప్లై శాఖ సరఫరా చేస్తుండగా వాటిని కుట్టడానికి అవసరమైన సుతిలి దారాలు మాత్రం ఆయా



కొనుగోలు కేంద్రాల వారే కొనుగోలు చేస్తున్నారు. ప్రతి ఖరీఫ్, రబీ సీజన్లో సహకార శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సింగిల్ విండో సొసైటీల్లో గత కొన్ని సంవత్సరాలుగా కేవలం సుతిలి దారాల ఖర్చు లక్షల్లో రాస్తూ ప్రభుత్వ సొమ్మును పక్కదారి పట్టిస్తున్నారు. ముత్తారం సింగిల్ విండో సొసైటీలో ఏకంగా ప్రతి సీజన్లో లక్షల్లో కేవలం సుతిలి దారాల, వాటర్ బిల్లు, ల్యాండ్ రెంట్ పేరిట, ఆఫీస్ మెయింటినెన్స్ ఖర్చుల కింద రాస్తున్నారంటే ప్రభుత్వ నిధులు ఏవిధంగా పక్కదారి పడుతున్నాయో అర్థమవుతుంది. గత మూడు ఏండ్లుగా సుతిలి కొనుగోలు పేరిట కోట్లాది రూపాయల కుంభకోణం జరిగినట్టుగా పెద్దఎత్తున ఆరోపణలు వస్తున్నాయి. ముత్తారం సహకార సంఘం నుండి సరఫరా ఐన ఎరువులను, పురుగుల మందులను ప్రయివేట్ వ్యాపారులకు అక్రమంగా అమ్ముకొని రైతుల పేరిట తప్పుడు బిల్లులు సృష్టించారు. అదే విదంగా సహకార సంఘం నుండి లోను తీసుకుంటే ప్రతి ఒక్క సభ్యుని చేత శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ తప్పనిసరిగా చేయాలనీ బలవంతం చేసి 20 వేల నుండి 50 వేల వరకు ఇన్సూరెన్స్ వాసులు చేశారు. శ్రీరామ్ ఇన్సూరెన్స్ కంపెనీలో గుజ్జుల రాజిరెడ్డి భార్య, కొడుకు ఏజెంట్ గా పని చేస్తున్నారు. తన పదవిని అడ్డుపెట్టుకొని అక్రమంగా సంపాదన చేసిన గుజ్జుల రాజిరెడ్డి పై విచారణ జరిపించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సీజన్లో గన్నీ సంచుల తరహాలోనే సుతిలి కూడా సివిల్ సప్లై శాఖ ఆధ్వర్యంలో సరఫరా జరిగేట్టు చర్యలు తీసుకోవాలని, ఎవరూ కూడా బయట మార్కెట్లో సుతిలి కొనుగోలు చేయకుండా తగు ఆదేశాలు జారీ చేయాలని ఫిర్యాదులో కోరారు.



## మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించిన కాంగ్రెస్ నేతలు

**సూర్య- కోరుట్ల**

కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే తమ వ్యక్తిగత అవసరాలు ఇంట్లో పనుల కోసం కోరుట్ల మున్సిపాలిటీ లోని సిబ్బందిని గత పది సంవత్స రాలుగా సొంత పనుల కోసం ఉపయోగించుకుంటున్నారని దీనిని నిరసిస్తూ సోమవారం కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోరుట్ల మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే ఇళ్లలో పనిచేస్తున్నటువంటి మున్సిపల్ సిబ్బందిని వెంటనే విధుల్లో నుంచి తొలగించాలని సంబంధిత ఉద్యోగులకు ప్రభుత్వ ఖజానా నుంచి చెల్లించిన కోటి 8 లక్షల రూపాయలను రికవరీ చేయాలని కోరుతూ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మున్సిపల్ కమిషనర్ విచారణ చేపట్టి బాధితులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు పట్టణ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి గావ్ చలో బస్తీ చలో కార్యక్రమం

**సూర్య వేములవాడ టౌన్**

కరీంనగర్ పార్లమెంటు గెలుపే లక్ష్యంగా గ్రామ గ్రామంలో ఇంటింటికి బిజెపి గావ్ చలో బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా సోమవారం వేములవాడ రూరల్ మండల కార్యవర్గ సమావేశం వర్క్ షాపు నిర్వహించారు ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ హాజరయి మాట్లాడుతూ మంగళవారం గావ్ చలో బస్తి చలో అభియాన్ లో భాగంగా ప్రవసి కార్యకర్తలను నియమించడం జరిగిందనీ 24 గంటలు గ్రామంలోనే ప్రవసి కార్యకర్త ఉండి కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించాలని అన్నారు. స్థానిక బిజెపి కమిటీలను చేసుకొని స్థానిక యువసంఘాలను మహిళా సంఘాలను స్థానిక గ్రామంలోని పాఠశాలలను సందర్శించి ప్రజాప్రతినిధులను కలవడం జరుగుతుందనీ తెలిపారు. ఈ కార్యక్రమం దేశం మొత్తం నిర్వహించడం జరుగుతుంది.ఈ అవకాశాన్ని రూరల్ మండలంలో మంగళవారం పూర్తిస్థాయిలో 17 గ్రామాలలో నిర్వహించడం జరుగుతుందని మండల అధ్యక్షుడు జక్కుల తిరుపతి తెలిపారు ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు వివిధ మోర్చల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గ్రామ భూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## యునైటెడ్ పూలే ఫ్రెంట్ జిల్లా అధ్యక్షునిగా వరాల శ్రీనివాస్

**సూర్య,కరీంనగర్ రూరల్**



యునైటెడ్ పూలే ఫ్రెంట్ జిల్లా అధ్యక్షునిగా వరాల శ్రీనివాస్ను ను నియమించారు. ఈ సందర్భంగా సోమవారం విలేకరుల సమావేశంలో వరాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు క్రీస్తుశకం అనేక ఇబ్బందులు వివక్షకు గురైతుంటే మహాత్మ జ్యోతిరావు పూలే అనేక సంస్కరణలు తీసుకొచ్చి మార్పు తెచ్చిన గొప్ప వ్యక్తి అన్నారు, ప్రభుత్వాలు, ప్రజలు ఈ సృష్టి ఉన్నంతవరకు మరిచిపోవద్దని సంకల్పంతో భారత జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత యునైటెడ్ పూలే ఫ్రెంట్ ఏర్పాటుచేసి నన్ను కరీంనగర్ జిల్లా అధ్యక్షునిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో ఏప్రిల్ 11 లోగా ఏర్పాటు చేయాలనే డిమాండ్ తో మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రతిమ మల్టీప్లెక్స్ మూడవ అంతస్తులలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కవిత హాజరైతునట్టు తెలిపారు. జిల్లాలోని బీసీ కుల సంఘాల నాయకులు, బీసీ ఉద్యోగ సంఘాలు, బీసీ ప్రజాప్రతినిధులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## బిరుదు కుటుంబాన్ని పరామర్శించిన పలువురు నేతలు

**సూర్య - సుల్తానాబాద్**



పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు సోమవారం ఆకస్మికంగా మృతి చెందడంతో పలువురు నేతలు ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తో పాటు ఎమ్మెల్సీ తానిపర్తి జీవన్ రెడ్డి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మంథని మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణా రెడ్డి, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, బిఆర్ఎస్ నాయకుడు చిరుమల్ల రాకేష్ కుమార్, డిసిపి బారీ, సిఐ జగదీష్ లతో పాటు పలువురు పలు రాజకీయ ప్రముఖులు మాజీ ఎంపీపీలు జడ్పిటిసిలు సర్పంచులు బిరుదు పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం బిరుదు రాజమల్లు భార్య సుశీల, కుమారుడు బిరుదు కృష్ణ, కోడలు సుల్తానాబాద్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత, కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఆన్ లైన్ మోసగాళ్లతో అప్రమత్తంగా ఉండాలి

### - ఏసిపి జీవన్ రెడ్డి

### - సైబర్ నేరాలకు మోసపోతే 1930 కి ఫిర్యాదు చేయాలి

**సూర్య, వీణవంక**

ఆన్ లైన్ మోసగాళ్లతో అప్రమత్తంగా ఉండాలని హుజురాబాద్ ఏసీపీ జీవన్ రెడ్డి అన్నారు. వీణవంక మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసిపి మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్రంగా ఉండాలని, మొబైల్ ఫోన్ కు వచ్చిన లింక్ లను ఓపెన్ చేయకూడదని అన్నారు. వివిధ వెబ్ సైట్ లింకులతో అధిక డబ్బులు వస్తాయని నమ్మించి మోసం చేస్తున్నారని, వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఘన్ముకుల గ్రామానికి చెందిన వడ్లూరి రాజు జాబ్ కోసం వెతుకుతుండగా బీట్ కాయిన్ పేరిట లింకులు పంపించి అధిక డబ్బులు వస్తాయని నమ్మించి లక్ష ఏడు వేలు కాజేశారని అన్నారు. మండలంలోని ఐలాబాద్ గ్రామానికి చెందిన బిట్ కాయిన్స్ ఆటలో పంపిన సొమ్ముకు సైబర్ నేరగాళ్లు ఇచ్చిన మాట ప్రకారం రాకపోవడంతో మోసం జరిగిందని గ్రహించి 1930 కి కాల్ చేయడంతో మూడు లక్షల పైచిలుకు ఫ్రీజ్ చేశామని, మరో మూడు లక్షల వరకు పోగొట్టుకున్నాడని వివరించారు. సైబర్ నేరాలకు మోసపోతే 1930 కు కాల్ చేసి వివరాలు తెలియజేయాలని సూచించారు. ప్రజలు సైబర్ నేరగాళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్ఐ వంశీకృష్ణ ఉన్నారు.



## జగిత్యాల నుండి తిరుపతికి రైలు సౌకర్యం కల్పించాలని వినతి పత్రం

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల పట్టణంలో సోమవారం జరిగిన ప్రజావాణికి బి ఆర్ ఎస్ విద్యార్థి నాయకులు భోగొజీ ముఖేష్ కన్న తిరుపతి తీర్థయాత్రలకు వెళ్లాలంటే కరీంనగర్ నుండి లేదా వరంగల్ నుండి వెళ్లాల్సి వస్తుందని దీనివల్ల స్థానిక జగిత్యాల జిల్లా వాసులకు ప్రయాణ విషయంలో పలు కష్టాలు ఎదురవుతున్నాయని జగిత్యాల జిల్లా కు ప్రాధాన్యతనిస్తూ జిల్లా వాసులకు అనుకూలంగా ఉండడానికి నేరుగా జగిత్యాల నుండి తిరుపతికి రైలు సౌకర్యం కల్పించాలని జగిత్యాల కలెక్టర్ యాస్మిన్ భాషకు వినతి పత్రం సమర్పించారు.

## జాతీయ పురస్కారం అందుకున్న మైతాపూర్ యువకుడు.

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం మైతాపూర్ గ్రామానికి చెందిన సామాజిక సేవకులు గంగుల శ్రీనివాస్ జాతీయ పురస్కారం అందుకున్నాడు.సహృదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు,గతంలో నిరుపేద లకు అన్నదానం,పేద యువత వివాహానికి ఆర్థిక సహాయం,రోగులకు ఆర్థిక చేయూత వంటి అనేక సేవలను పురస్కరించుకొని యువ చైతన్య యూత్ వెల్ఫేర్ సొసైటీ తెలంగాణ జాతీయ నాయకులు వివేకానంద,సుభాష్ చంద్రబోస్ జయంతోత్సవాలను పురస్కరించుకొని జాతీయ పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ వరంగల్ జిల్లా హన్మకొండ పట్టణంలోని టిఎన్జీవో భవన్ లో జాతీయ పురస్కారాన్ని అందుకున్నాడు. ఈ సందర్భంగా ఆయనను యాదవ్ సంగం నాయకులు అభినందించారు.

## దళిత బంధు నిధుల విడుదలపై కాంగ్రెస్ వైఖరి తెలపాలి

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ నియోజకవర్గంలో రెండో విడత దళిత బంధు నిధుల విడుదలపై కాంగ్రెస్ పార్టీ వైఖరి తెలపాలని బిజెపి ఎస్సీ మోర్చా తూర్పాటి రాజు అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలోని వీణవంక మండలం, జమ్మికుంట పట్టణంలో దళిత బంధు రెండో విడత రానందున ఇద్దరు ఆత్మహత్యాయత్నంనకు పాల్పడడం చాలా బాధాకరం అని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం ఉప ఎన్నిక సందర్భంగా తీసుకొచ్చిన దళిత బంధు పథకాన్ని ఈరోజు నిర్వీర్యం చేయడం సరికాదని అన్నారు. దళితులు ఎవరు కూడా దళిత బంధు రాదేమోనని అపోహకు గురై ఆత్మహత్యయత్నానికి పాల్పడవద్దని కోరారు. ప్రతి ఒక్కరు ధైర్యంగా ఉండి దళిత బంధు సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, అకౌంట్ లో డబ్బులు ఉండి ఎన్నికల ముందు కోడ్ రావడం వల్ల కొంత జాప్యం జరిగిందని, ఎన్నికలు అయిపోయి రెండు నెలలు అవుతున్నప్పటికీ ఈ ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయం అన్నారు. ఈ సంఘటనలపై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి స్పందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు బోరగాల సారయ్య, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రావుల వేణు, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి వోడ్నాల విజయ్, ఎస్సి మోర్చా ఉపాధ్యక్షులు తూర్పాటి రాజశేకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎస్పి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గాచెట్టుపల్లి లక్ష్మణ్ మాదిగ ఎన్నిక



**సూర్య -కోరుట్ల**

జగిత్యాల జిల్లా కేంద్రంలో సోమవారం జిల్లా ఇంచార్జి గంధమల్ల నాగభూషణం అధ్యక్షతన జరిగిన ఎం.ఎస్.పి, ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల జిల్లా సమావేశంలో మహాజన సోషలిస్టు పార్టీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జగిత్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా చెట్టుపెల్లి లక్ష్మణ్ మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులుగా దూమల గంగారాం మాదిగ, జగిత్యాల జిల్లా అధికార ప్రతినిధి గా బెజ్జంకి సతీష్, మాదిగ, కాశవత్తుల లక్ష్మీరాజ%శీ% మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి గా అరికిల్ల సతీష్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులుగా బోనగిరి కిషన్, ముల్కల శ్రీనివాస్,దయ్యాల అనుమంతు, జగిత్యాల జిల్లా కార్యదర్శిగా బాలే అంజన్న, జగిత్యాల జిల్లా సహాయ కార్యదర్శిగామీసాల సాయిలు, లను ఎన్నుకున్నారు. అనంతరం జగిత్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్లపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, అనుబంధ సంఘాల వ్యవస్థాపక అధ్యక్షులు మహాజన నేత అభినవ అంబేద్కర్ మాన్యశ్రీ మందకృష్ణ భవిష్యత్ కార్యచరణ కొరకై రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో నూతన కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని, ఇందులో భాగంగా జగిత్యాల జిల్లా పూర్తిస్థాయి కమిటీ వేసుకోవడం జరిగింది. అనంతరం మంద కృష్ణ మాది గ ఆదేశాల మేరకు మా మీద నమ్మకంతో మహాజన సోషలిస్ట్ పార్టీ ని జగిత్యాల జిల్లా వ్యాప్తంగా బలోపేతం చేయడానికి ఈ నూతన కమిటీలను ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. సామాజిక న్యాయం జెండా తో గౌరవనీయులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఏర్పడ్డ మహాజన సోషలిస్ట్ పార్టీని బడుగు బలహీన వర్గాల, ప్రజల్లోకి తీసుకెళ్లడం ప్రజా సమస్యల పై పోరాటం చేసి వారి సమస్యల పరిష్కారం కొరకై ముందు నిలబడతామని అన్నారు. అదేవిధంగా ఎస్సీల వర్గీకరణ, చట్టబద్ధత సాధనకై కష్టపడి పని చేస్తామని మా మీద పెట్టుకున్న నమ్మకాన్ని నూటికి నూరు శాతం నెరవేస్తామని అన్నారు. మాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర కమిటీకి ,జగిత్యాల జిల్లాలో ఉన్నటువంటి ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్, ఎం జె ఎఫ్, ఎంఎస్ఎఫ్, వి హెచ్ పి ఎస్, ఎంఎంఎస్, సీనియర్ నాయకులకు, అన్ని అనుబంధ సంఘాల నాయకులకు కార్యకర్తలకు ఉద్యమం పైన ప్రేమ ఉన్న నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# ఏడుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న స్థావరంపై పోలీసులు దాడి చేసి ఏడుగురిని పట్టుకున్నట్లు హుజురాబాద్ టౌన్ సిఐ బొల్లం రమేష్ తెలిపారు. గ్రామ శివారులో 11 మంది పేకాట ఆడుతున్నారని సమాచారం అందగా ఎస్ఐ సాంబయ్య సిబ్బందితో వెళ్లగా ఏడుగురు పట్టుబడగా, నలుగురు పారిపోయారని ఆయన తెలిపారు. వారి వద్ద నుండి 17,600 రూపాయలు పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ దాడిలో హుజురాబాద్ ఎస్ఐ సాంబయ్య, హెడ్ కానిస్టేబుల్ ఫసియుద్దీన్, కానిస్టేబుళ్లు అవినాష్, ప్రసాద్ లు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఎస్ఐ అశోక్

**సూర్య మల్యాల**



మల్యాల మండలం నూకపల్లి బీఈడీ కాలేజీ వద్ద ప్రమాదవశాత్తు బైక్ పై నుండి మహిళ కింద పడడంతో గాయాలు అవగా ఆ మార్గం గుండా వెళు న్న ఎస్ఐ అశోక్ గమనించి మహిళకు నీరు అందించి ద్విచక్ర వాహనంపై కూర్చొని లేని స్థితిలో ఉన్న ఆ మహిళను పోలీస్ వాహనంలో మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు మానవత్వం చాటుకున్నారు

# రేవంత్ రెడ్డి మాటలను తీవ్రంగా ఖండించిన బిఆర్ఎస్ నాయకులు



**సూర్య, మెట్ పల్లి టౌన్**

రేవంత్ రెడ్డి నిన్న అనూచితంగా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ బిఆర్ఎస్ నాయకులు సోమవారం పట్టణంలోని పాత బస్టాండ్ లోని జాతీయ రహదారి పై రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత, స్వరాష్ట్ర ఉద్యమ నాయకుడు, రాష్ట్రాన్ని సాధించడం కోసం చావు నోట్లో తలపెట్టి రాష్ట్రాన్ని సాధించి తెలంగాణ ప్రజల కలలను సాకారం చేసిన యోధుడు, ఉద్యమకారుడు తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ని నిన్న ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలతో ఇష్టం వచ్చిన రీతిలో తెలంగాణ రాష్ట్ర గౌరవం తగ్గించేలా బరితెగించి, తెలంగాణ ద్రోహి అయినా రేవంత్ రెడ్డి మాట్లాడడం సబబు కాదని అన్నారు. ఇది రాష్ట్రానికి మరియు రాజకీయాలకు మంచి పద్ధతి కాదు అని దీనిని పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండిస్తూన్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బోయిన్పల్లి చంద్రశేఖర రావు, కౌన్సిలర్ అంగడి పురుషోత్తం, పార్టీ నాయకులు లింగంపల్లి సంజీవ్, ఎనుగందుల శ్రీనివాస్ గౌడ్, గాదె రాజన్న , ఓజ్జల శ్రీనివాస్ ,బర్ల అర్జున్ ,నల్ల మహేష్, మునాఫ్, నరేందర్ ,శివ పలువురు నాయకులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారక్క జాతర వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**సూర్య శంకరపట్నం**



మండల కేంద్రంలో సమ్మక్క సారక్క జాతర వాల్ పోస్టర్ జాతర కమిటీ చైర్మన్ గుర్రం స్వామి గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన మానకొండూరు శాసనసభ్యులు శ్రీ కవ్వంపల్లి సత్యనారాయణ, అతనితోపాటు ఈ కార్యక్రమంలో ఈవో మారుతి రావు చైర్మన్ గుర్రం స్వామి గౌడ్ మరియు ధర్మకర్తలు గుర్రం శ్రీనివాస్ గుర్రం వెంకటేశం బుచ్చయ్య బొబ్బల శ్రీనివాస్ బొజ్జ రవి మేకల కుమారు బొంగోని తిరుపతి గౌడ్ పూజారులు జనగం తిరుపతి గుడిశాల సారయ్య కొత్తపెల్ తిరుపతి బొంగుని చక్రపాణి బొజ్జ రాజయ్య పంజాల సంపత్ బండి సంపత్ తదితరులు పాల్గొన్నారు,

# విద్యార్థులు పఠనాసక్తిని పెంపొందించుకోవాలి

**- పాఠశాలకు పుస్తకాల వితరణ**

**- డీపీఆర్ఓ మామిండ్ల దశరథం**

**సూర్య కోనరావుపేట**



విద్యార్థులు పఠనాసక్తిని పెంపొందించుకొని అభ్యసన కొనసాగించాలని డీపీఆర్ఓ మామిండ్ల దశరథం సూచించారు. సోమవారం కోనరావుపేట మండలం కోలనూరులో తాను చదువుకున్న ప్రభుత్వ పాఠశాలలో గ్రంథాలయం కోసం 1995%--%-96 లో 7వతరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు కలిసి రూ.5 వేల విలువైన పుస్తకాలను ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య గౌడ్ కు అందజేశారు. ఈ సందర్భంగా డీపీఆర్ఓ పదవ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలపై పలు సూచనలు చేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు పదవ తరగతి పరీక్షలు కీలకమని బాగా కష్టపడి చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచి మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు మా బ్యాచ్ తరపున నగదు పారితోషికంతో పాటు మేమెంటొలను అందజేసి సత్కరిస్తామని డీపీఆర్ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చందులాల్, శంకర్, సంతోష్,తిరుపతి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# నాగారానికి బస్సులు వేయాలని ఎమ్మెల్యే కు వినతి

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం నాగారం కోదండ రామస్వామి ఆలయంలో జరిగే మాఘ అమావాస్య జాతరకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ని గ్రామస్తులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాగారం, పల్లిమక్త గ్రామాల మధ్యలో 2కిలోమీటర్ల వరకు నిలిచిపోయిన తారు రోడ్డు పనులను వెంటనే చేయించాలని,గ్రామానికి బస్సులు నడిపించాలని విప్ ను కోరారు. అలాగే గ్రామంలో రైతులకు ఎరువుల గోదాం నిర్మాణం కోసం వినతి పత్రాలను అందజేశారు. సానుకూలంగా స్పందించిన విప్ జాతరకు బస్సులను పంపించేల చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగభూషణం,భాస్కర్ రావు,తీగల వెంకన్న,నాగరాజు, రవి శ్రీనివాస్,సత్తయ్య, దుంపెట నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్సీ



**సూర్య, రాయికల్**

మండలంలోని అయోధ్య గ్రామంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి భూమి పూజ చేసి ప్రారంభించారు.ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గ్రామంలో శ్రీరామ మందిరంలో రాములవారి దర్శనం చేసుకొని, ప్రత్యేక పూజలు చేసి రామాలయం నకు సరైన రోడ్డు సౌకర్యం లేదని రూ. 10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. అలాగే ఆలయంలో ప్రత్యేకంగా సిసి బెడ్ నిర్మాణాన్ని పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ రాణవేణి భారతి రవీందర్ మండల నాయకులు రవీందర్రావు,గోపి రాజారెడ్డి,మహేందర్ గౌడ్,జగదీశ్వర్ రెడ్డి, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలించిన ఇద్దరు రిమాండ్

**సూర్య బోయినపల్లి**

వేములవాడ పట్టణానికి చెందిన లిక్కిడి జితేందర్ తన డ్రైవర్ లోకిని తిరుపతి తో కలిసి మూల వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తూ రత్నంపేట వద్ద పోలీస్ తనిఖీల్లో దొరకగా వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా యజమాని జితేందర్ పై 18 కేసులు డ్రైవర్ తిరుపతి పై ఐదు కేసులు ఇదివరకే నమోదయి ఉన్నందున నేరానికి అలవాటుపడ్డ ఈ ఇరువురిని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించనైనది. ఇసుకను అక్రమంగా తరలించే వారిపై బైండోవర్లు ,రిమాండ్లు మరియు కకఠినమైన చర్యలు తీసుకుంటామని బోయినపల్లి ఎస్సై శ్రీకాంత్ తెలిపారు

# హద్దు రాళ్ల తొలగింపు

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం రాజన్న గొల్లపల్లి (కోలనూర్)గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 524/Bలో 2 ఎకరాల 10 గుంటల విస్తీర్ణంలో ఎలాంటి అనుమతులు లేకుండా వ్యవసాయ భూమిలో నిర్వహిస్తున్న వెంచర్ లో హద్దు రాళ్ళను తొలగించినట్లు ఎంపీఓ రాజు తెలిపారు. ఎలాంటి అనుమతులు లేని ఈ లే అవుట్ లో ఎవరు ప్లాట్స్ కొనవద్దని సూచించారు.నిర్వాహకులు ప్రభుత్వ అనుమతులు తీసుకున్న తర్వాతనే వెంచర్ పనులు చేసుకోవాలని లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్థల యజమానులకు నోటీసులిచ్చామన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ వెంకటరామమ్మ, పంచాయతీ సెక్రటరీ తదితరులు ఉన్నారు.